www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 106 ఆదివారం, ఆగస్టు 30, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే
# ఆందోళన

**- తక్షణ సాయం అందించాలని మోడీకి లేఖ**



**న్యూఢిల్లీ,ఆగస్టు29 :** నేపాల్‌లో సంభవించిన విధ్వంసకర వరదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆయన లేఖ రాశారు. నేపాల్‌లో భారీ వరదల కారణంగా పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని ఖర్గే పేర్కొన్నారు. వరదల కారణంగా 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు 1,000 మందికి పైగా గల్లంతైనట్లు ఖర్గే తన లేఖలో తెలిపారు. వేలాది మంది ప్రజలు ఆహారం, మందులు, నివాసం, ఇతర అత్యవసర సదుపాయాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వంతో మిగతా2లో...



## 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**- సర్క్యులర్ విడుదల చేసిన కార్యదర్శి**

**హైదరాబాద్,ఆగస్టు29 :** తెలంగాణ శాసనసభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి అధికారిక సర్క్యులర్ జారీ చేశారు. సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటల నుంచి సభలు ప్రారంభమవుతాయని పేర్కొంటూ అసెంబ్లీ అధికారులు శాసనసభ సభ్యులతో పాటు శాసన మండలి సభ్యులకు కూడా సమాచారాన్ని అందిస్తూ సర్క్యులర్‌ను పంపించారు. తెలంగాణలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబర్‌లోనే నిర్వహిస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మిగతా2లో...

## తెలంగాణ చెరువుల పునరుద్దరణ
# అత్యావశ్యకం

- చిన్ననీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయాలి
- సిఎం రేవంత్ రెడ్డికి రైతు కమిషన్ నివేదిక



**హైదరాబాద్,ఆగస్టు29 :** తెలంగాణలో చెరువుల పరిరక్షణ, చిన్న నీటిపారుదల వ్యవస్థ బలోపేతం దిశగా వ్యవసా య, రైతు సంక్షేమ కమిషన్ కీలక సూచనలు చేసింది. చిన్న నీటిపారుదల వ్యవస్థను ప్రత్యేకం గా పునరుద్ధరించడంతో పాటు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే సాంకేతిక విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించింది. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను సమన్వయం చేస్తూ కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థను తీసుకురావాలని సిఫారసు చేసింది. చిన్న నీటిపారుదలపై రూపొందించిన నివేదికను కమిషన్ ప్రతినిధి బృందం శనివారం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించింది. ఈ సంద ర్భంగా రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, గంగాధర్, ఎం. భవానీరెడ్డి పాల్గొన్నారు. మిగతా2లో...

## ప్రధాని మరోమారు
# విదేశీ పర్యటన

**ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌లలో పర్యటించనున్న మోడీ**



**న్యూఢిల్లీ,ఆగస్టు 29 :** ప్రధాని నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధం అయ్యారు. రెండు దేశాల విదేశీ పర్యటనకు బయలుదేరనున్నారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మిగతా2లో...

# నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

- పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం
- గ్రామాల్లో సమస్యలపై నేరుగా తెలుసుకున్న మంత్రి
- అక్కడికక్కడే పలువురు అధికారులకు ఆదేశాలు




2లో



## ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

**కేబినెట్ పునర్వవ్యస్థీకరణతో కొత్తదనం తేవాలి**
**మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**

**హైదరాబాద్,ఆగస్టు29 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. మిగతా2లో...

## భవిష్యత్ పోరాటాలపై
# బిజెపి కసరత్తు

- 22ఎ భూములపై త్వరలోనే కార్యాచరణ
- పార్టీ నేతలతో బిజెపి చీఫ్ రామ్ సమీక్ష



2లో

## గోల్ఫ్ టూరిజం హబ్‌గా
# తెలంగాణ

- బ్రాండ్ అంబాసిడర్‌గా కపిల్ దేవ్
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి




**హైదరాబాద్,ఆగస్టు29 :** పర్యాటకం, క్రీడల ప్రచారానికి కపిల్‌దేవ్ సేవలు వినియోగించు కుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 12వ ఎడిషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. శామీర్‌పేట సమీపంలోని జవ హర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షించేలా మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జా తీయ పర్యాటక, క్రీడా రంగంలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా క్రీడలు, పర్యాటక రంగాలు రెండింటినీ మిళితం చేస్తూ తెలంగాణను 'గోల్ఫ్ టూరిజం హబ్'గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది. రాష్ట్ర పర్యాటక , మిగతా2లో...

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బిఆర్ఎస్

**వడ్డీలకే సంపాదన అంతా ఖర్చు చేస్తున్నాం: మంత్రి పొంగులేటి**



**సూర్యాపేట,ఆగస్టు29 :** ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగడంలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రం అంటూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక తాము ఎంతో యాతన పడుతు న్నామని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని నూతన కల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తున్నామన్నారు.

మిగతా2లో...



## ౯౨.౮౬ లక్షల ఓట్ల తొలగింపుపై
# సమగ్ర పరిశీలన

- సర్ ప్రక్రియ గడువును మరో నాలుగు వారాలు పొడిగించాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి సిఎం రేవంత్ రెడ్డి లేఖ

**హైదరాబాద్,ఆగస్టు29 :** ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన మిగతా2లో...

ఆదివారం,
ఆగస్టు 30, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో ప్రధాని మోదీ ఉజ్బెకిస్తాన్‌లో ద్వైపాక్షిక పర్యటన చేయనున్నారు. తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. ఉజ్బెకిస్తాన్‌లో ప్రధాని మోదీకి ఇది నాలుగో పర్యటన కానుంది. ఈ పర్యటనలో భారత్, ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు.. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాల్లో పరస్పర సహకారంపై ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. అలాగే డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై కూడా చర్చలు జరగనున్నాయి. భారత్ 'విక్షిత్ భారత్ 2047' అభివృద్ధి దార్శనికతతో పాటు ఉజ్బెకిస్తాన్ 'ఉజ్బెకిస్తాన్-2030' అభివృద్ధి ప్రణాళికలపై కూడా ఇరు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి జరగనుంది. భవిష్యత్‌లో ఆర్థిక, సాంకేతిక, మౌలిక వసతుల రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకునే అవకాశాలను పరిశీలించనున్నారు. తాష్కెంట్‌లో ప్రధాని మోదీ పలు ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శించడంతో పాటు తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శించనున్నారు. ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు కిర్గిజ్ రిపబ్లిక్‌లో పర్యటించనున్నారు. కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ బిష్కెక్ కు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. 25వ వార్షికోత్సవం సందర్భంగా ఈ శిఖరాగ్ర సమావేశం జరగనుంది. 2017 నుంచి భారత్ అక్షలో పూర్తి సభ్యదేశంగా కొనసాగుతోంది. సమావేశంలో భద్రత, అనుసంధానం, ప్రాంతీయ సహకారం, అభివృద్ధి అవకాశాలపై భారత ప్రాధాన్యతలను ప్రధాని మోదీ ప్రస్తావించనున్నారు. సభ్యదేశాల నేతలతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అలాగే కిర్గిజ్ రిపబ్లిక్‌లో జరిగే 6వ వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి కూడా ప్రధాని మోదీ హాజరుకానున్నారు. మధ్య ఆసియా సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే ఈ క్రీడలు ప్రాంతీయ సాంస్కృతిక సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి.

# భవిష్యత్ పోరాటాలపై బిజెపి కసరత్తు

**హైదరాబాద్,ఆగస్టు29:** తెలంగాణలో తమ పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ కసరత్తులు చేస్తోంది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తమ గొంతుకను వినిపిస్తోంది. ఈ మేరకు ఆ పార్టీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన ఫీజు బకాయిల చెల్లింపు కోసం ఇటీవల దీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. మరో రెండు పోరాటాలకు బీజేపీ నాయకులు సన్నద్ధమవుతున్నారు. 22-ఏలో చేర్చిన భూమి సంబంధించిన బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల 5,6 తేదీల్లో టీబీజేపీ నేతలు మరో దీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ భేటీలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. 22-ఏ వ్యవహారంపై చేసే దీక్షపై సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. దీక్షకు సంబంధించిన కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీ బలాబలాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీని బలోపేతం చేసే దిశలో భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం బీజేపీ తదుపరి కార్యాచరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి అసెంబ్లీ వరకు రైతుయాత్ర చేపట్టేందుకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ సిద్ధమవుతున్నారు.

# 22.86 లక్షల ఓట్ల తొలగింపుపై సమగ్ర పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర పరిశీలన అవసరమని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అభ్యంతరాలు,క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కోరుతూ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని, ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటర్ జాబితాను కనీసం రెండుసార్లు చదివి వినిపించాలన్నారు. నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, మండలస్థాయి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌వోలను నియమించాలని కోరారు. ఓటర్ల నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రస్తుతం ఉన్న గడువు సరిపోదని పేర్కొన్నారు. గడువును మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని కోరారు. వలస కూలీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమించాలని కోరారు. పక్రియను వికేంద్రీకరించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని.. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ శివారు ప్రాంతమైన షామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో దాదాపు 130 ఎకరాల విస్తీర్ణంలో ఒక భారీ గోల్ఫ్ కోర్సును నిర్మించనున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే క్రీడాకారులను, పర్యాటకులను ఆకట్టుకునేలా దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో రూపకల్పన చేయనున్నారు. దీంతోపాటు, ప్రకృతి అందాలకు నిలయమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల వద్ద మరో ప్రపంచస్థాయి గోల్ఫ్ కోర్సును అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో ఈ రెండింటిని నిర్మించి, పర్యాటకులకు ఉన్నత స్థాయి వసతులను కల్పించనున్నారు. భారీ ప్రాజెక్టులతో పాటు తెలంగాణ పర్యాటక , క్రీడారంగాలను ప్రపంచస్థాయిలో ప్రచారం చేసేందుకు ప్రముఖ భారతీయ క్రికెట్ దిగ్గజం, గోల్ఫ్ క్రీడాభిమాని కపిల్ దేవ్ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయనకున్న ప్రపంచవ్యాప్త గుర్తింపు ద్వారా విదేశీ పర్యాటకులను, పెట్టుబడిదారులను తెలంగాణ వైపు ఆకర్షించడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం. ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి కేవలం పర్యాటక ఆదాయం మాత్రమే కాకుండా, స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విదేశీ పర్యాటకుల రాకతో హోటల్, రవాణా రంగాలకు కూడా మహర్దశ పడుతుంది. ప్రకృతి సౌందర్యం, ఆధునిక క్రీడా వసతుల మేళవింపుతో తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

# నియోజకవర్గంలో పల్లెపల్లెకు కార్యక్రమం

**సిద్దిపేట,ఆగస్టు29** పల్లె పల్లెకు పొన్నం అన్న,పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దండేపల్లికి నూతన గ్రామ పంచాయతీ భవనం, వీఓ భవనాలు, అంతర్గత సీసీ రోడ్లు, పలు ప్రధాన రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న కాలువ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, నీటి సంరక్షణకు ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించడం జరిగింది. ÷-రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు యువత క్రీడల వైపు దృష్టి సారించేలా క్రీడా సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దండేపల్లిలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నాం.సమస్యలను స్వయంగా విని, అధికారులతో అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా పాలన లక్ష్యం. దండేపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఇకపోతే సూరారం గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత.. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో 'ప్లలె ప్లలెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసు కోవడం జరిగింది. ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికా రులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ప్రజా పాలనలో సూరారం గ్రామానికి 26 ఇందిరమ్మ ఇళ్లు, 475 పెన్షన్లు, 665 కుటుం బాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 158 కొత్త రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, కళ్యాణలక్ష్మి తదితర సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరడం జరిగింది. సూరారం ప్రజల విజ్ఞప్తి మేరకు హుజురాబాద్-హనుమకొండ మధ్య సూరారం మీదుగా ఆర్టీసీ బస్సు నడిపించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. సూరారం-పొలాడ్ పల్లి మధ్య బ్రిడ్జి, రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఇప్పటికే సుమారు రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. మిగిలిన పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తాం. ల్గ÷తులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని, ప్రజలు ఇంకుడు గుంతలు నిర్మించుకుని భూగర్భ జలాల పరి రక్షణకు సహకరించాలని సూచించడం జరిగింది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు 1,200 స్టీల్ బ్యాంక్ కిట్లు అందించడం జరిగింది. యువత క్రీడల వైపు దృష్టి సారించేలా సూరారం గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నాం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా పక్రియ కొనసాగుతోంది. ఎలాంటి పైరవీలు అవ సరం లేదని స్పష్టం చేయడం జరిగింది. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబి తా నుంచి తొలగిపోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.

# నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయం చేసుకుని బాధితులకు అవసరమైన మానవతా, సహాయక చర్యలను అందించాలని ఖర్గే కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసి, బాధితులకు అవసరమైన ఆహారం, మందులు, నివాసం వంటి అత్యవసర సదుపాయాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వరదల కారణంగా నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు కూడా చిక్కుకుపోయారని ఖర్గే తెలిపారు. వారిని గుర్తించి సురక్షితంగా భారత్‌కు తరలించేందుకు రెస్క్యూ, తరలింపు చర్యలను ముమ్మరం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఖర్గే తన లేఖ ద్వారా స్పష్టం చేశారు. బాధిత ప్రజలకు మానవతా దృక్పథంతో అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు.

# 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సభలో విస్తృతంగా చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

అంతేకాకుండా మాజీ సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీకి వచ్చి ఈ చర్చలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలను లోతుగా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాలు, రగులుతున్న సామాజిక అంశాల నేపథ్యంలో సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే ఈ అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారనున్నాయి.

# తెలంగాణ చెరువుల పునరుద్ధరణ అత్యావశ్యకం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో నీటి భద్రత, వ్యవసాయ రంగ స్థిరీకరణ, గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ అత్యంత అవసరమని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చిన్న నీటిపారుదల చట్టాన్ని రూపొందించాలని సూచించింది. చెరువుల పూర్తి నీటి నిల్వ మట్టం సరిహద్దులను తక్షణమే గుర్తించి, ఆక్రమణలను తొలగించి శాశ్వతంగా పరిరక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. నీటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా సాంకేతిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, చిన్న చెరువులు, ఇతర చిన్న నీటి వనరులను పెద్ద నీటిపారుదల వ్యవస్థలతో అనుసంధానించే విధానాన్ని రూపొందించాలని కమిషన్ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా గత రెండేళ్లలో కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రభుత్వానికి అందించిన సూచనలను కమిషన్ బృందం ముఖ్యమంత్రికి వివరించింది. కమిషన్ పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో వ్యవసాయ రంగంలో పంటల మార్పిడిపై మరింత దృష్టి పెట్టాలని, ఉద్యానవన పంటల సాగును పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుల ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుపైనా కమిషన్ ప్రత్యేకంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. చెరువుల పునరుద్ధరణతో పాటు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే అంశాలపై కూడా కమిషన్ మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు.

# ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటంకాలు సృష్టించకూడదని చెప్పారు. కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రెస్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరంగానే ఉన్నారన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన కీలక విషయాలపై స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డి కొత్త వాటిని అమలు చేస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రివర్గంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందన్నారు. తెలంగాణలో ఏ రాజకీయ పార్టీలోనూ క్రమశిక్షణ లేదని, కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు తగ్గించాలన్నారు. అదేవిధంగా పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే నష్టం జరుగుతుందన్నారు. పార్టీలో లీకేజీలను కంట్రోల్ చేయాలని, క్రమశిక్షణ ముఖ్యమని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు, నాలుగు పంటలకూ రైతు భరోసా అందించాలని శాసన మండలి ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏని రద్దు చేయాలని సూచించారు. ప్రజలకు ఉచిత పథకాలను తగ్గించాలని, నిజమైన లబ్దిదారులకే వాటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

- గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా కార్యక్రమాలు..
- పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు29 :** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, క్రీడా శాఖ అధికారులు, హాకీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి మంత్రి వాకిటి శ్రీహరి, ఛైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, అధికారులు, క్రీడాకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం తెలంగాణ హాకీ లీగల్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. భారతీయ క్రీడాస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ అని కొనియాడారు. ధ్యాన్‌చంద్ తన అద్భుతమైన ఆటతీరు, క్రమశిక్షణ, ఏకాగ్రతతో భారత హాకీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. ఆయన జీవితం ప్రతి క్రీడాకారుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆటలపై మక్కువ, ఏకాగ్రత, క్రమశిక్షణ ఉంటే విజయాన్ని సాధించవచ్చని మంత్రి అన్నారు. ప్రస్తుత తరం యువత సోషల్ మీడియా రీల్స్‌పై కాకుండా తమ భవిష్యత్తు కోసం క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. రీల్స్ కోసం కాకుండా.. రియల్ లైఫ్ కోసం ఆటలు ఆడండని మంత్రి యువ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో? తెలంగాణను క్రీడారంగంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన మౌలిక వసతులు, శిక్షణ, ప్రోత్సాహం అందిస్తూ తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం









**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 29(పీపుల్స్ న్యూస్)**
యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించిన సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవత్సవ వారి సతీమణి. డిఆర్ఎం సికింద్రాబాద్ డాక్టర్ గోపాల కృష్ణన్ ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆలయ మండపంలో ఈవో ఉమ్మడి భాస్కర్ శాలువాతో సత్కరించారు అనంతరం ఆలయ చరిత్ర శిల్పకళా వైభవాన్ని టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వివరించారు వారి వెంట టూరిస్ట్ పోలీసులు శ్రీకాంత్ బద్రు పురావస్తు దేవాదాయ శాఖ వారు ఉన్నారు.

# నేపాల్ వరదల్లో పార్వతీపురం పండావీధికి చెందిన నలుగురు గల్లంతు



**పార్వతీపురం, 29 ఆగష్టు :** నేపాల్‌లో ఉధృతంగా ప్రవహించిన వరదల్లో మానస సరోవరం యాత్రకు వెళ్లిన పార్వతీపురం పండావీధికి చెందిన కుటుంబ సభ్యులు గల్లంతైన ఘటన కలకలం రేపింది. పండావీధికి చెందిన సుభాష్ చంద్ర సాహూ పెద్ద కుమారుడు సంతోష్ కుమార్ సాహూ (47) 20 ఏళ్లుగా లండన్‌లో స్థిరపడ్డారు. సంతోష్ తన భార్య సురభి (43), కుమారుడు స్పందన్ (18), కుమార్తె సైనా సాహో (13)తో కలిసి ఇటీవల మానస సరోవరం యాత్రకు బయలుదేరారు.నేపాల్‌లో యాత్ర కొనసాగుతుండగా ఓ వంతెనపై వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో ఒక్కసారిగా వరద ప్రవాహం ఉధృతమై వాహనం కొట్టుకుపోయినట్లు సమాచారం. అప్పటి నుంచి సంతోష్‌తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లల ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. నేపాల్ గైడ్ ద్వారా ఈ విషయాన్ని సంతోష్ బంధువులు తెలుసుకున్నారు.సంతోష్ తల్లిదండ్రులు ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో రెండో కుమారుడు మురళి సాహూ వద్ద ఉన్నారు. యాత్రకు వెళ్లిన తమ కుటుంబ సభ్యులు ప్రకృతి విపత్తులో చిక్కుకున్నారన్న వార్తతో వారు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గల్లంతైన నలుగురి కోసం కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతుండగా, వారు క్షేమంగా బయటపడాలని పండావీధి వాసులు, బంధువులు ప్రార్థిస్తున్నారు.

# కాంట్రాక్టర్లపై కనికరం కలగదా?

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 29( పీపుల్స్ న్యూస్)**
అభివృద్ధి పనులు పూర్తి చేసిన చిన్న కాంట్రాక్టర్ల బకాయిలను చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలిదేశాభివృద్ధికి సహజ వనరులు, మానవ వనరులు ఎంత ముఖ్యమో.. అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో అమలు చేసే కాంట్రాక్టర్ల వ్యవస్థ కూడా అంతే ముఖ్యమైనది. మేధావులు, రాజకీయ నాయకులు, ఆర్థికవేత్తలు, శాస్త్రవేత్తలతో పాటు కాంట్రాక్టర్లు కూడా దేశ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారు.కాంట్రాక్టర్ల వ్యవస్థ లేకుండా ప్రభుత్వ అభివృద్ధి పనులు ముందుకు సాగడం అనేది దాదాపు అసాధ్యం. రహదారులు, వంతెనలు, పాఠశాలలు, తాగునీటి పథకాలు, భవనాలు, సాగునీటి పనులు.. ఇలా ప్రజలకు అవసరమైన అనేక మౌలిక సదుపాయాల నిర్మాణంలో కాంట్రాక్టర్ల పాత్ర కీలకం.అయితే చిన్న కాంట్రాక్టర్ల పరిస్థితి మాత్రం దయనీయంగా మారుతోంది. వారిలో చాలామంది ఉన్నత విద్యనభ్యసించిన నిరుద్యోగులు. ఉపాధి కోసం కాంట్రాక్టు పనులను చేపట్టి, తమకు ఉన్న ఆస్తులను తాకట్టు పెట్టడం లేదా బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పనులు పూర్తి చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు పనులు పూర్తి చేయాలనే ఒత్తిడితో, అప్పులు తెచ్చి అయినా పనులను సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగిస్తున్నారు.చిన్న వ్యాపార సంస్థలకు ప్రభుత్వం రుణాలు, సబ్సిడీలు, వివిధ ప్రోత్సాహకాలు అందిస్తోంది. కానీ చిన్న కాంట్రాక్టర్లకు మాత్రం బ్యాంకు రుణాలు పొందడం అంత సులభం కాదు. పెద్ద కాంట్రాక్టర్లకు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు, బ్యాంకు రుణాలకు ప్రభుత్వ హామీలు, ఇతర సౌకర్యాలు లభిస్తుండగా.. చిన్న కాంట్రాక్టర్లు మాత్రం అధిక వడ్డీలకు ప్రైవేటు అప్పులు తెచ్చుకుని పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

**నష్టాలను భరించినా పనులు పూర్తి చేసిన చరిత్ర**

కాంట్రాక్టర్ అంటే కేవలం లాభం కోసం పని చేసే వ్యక్తి మాత్రమే కాదని చెప్పడానికి చరిత్రలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. భద్రాచలం వద్ద గోదావరి నదిపై నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారధి నిర్మాణానికి సంబంధించిన ఒక సంఘటన దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. బొంబాయికి చెందిన పటేల్ గారి కంపెనీ టెండర్ ద్వారా ఈ నిర్మాణ పనులను దక్కించుకున్నట్లు పెద్దలు చెబుతారు. నిర్మాణ సమయంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ పనులు కొనసాగుతున్న సమయంలో పటేల్ గారు మరణించారు.ఆ సమయంలో కంపెనీ డైరెక్టర్లు, పటేల్ గారు మరణించిన కారణంగా పనిని రద్దు చేసుకోవాలని ఆయన సతీమణికి సూచించినప్పటికీ.. ఆమె మాత్రం తన భర్త పేరు చిరస్థాయిగా నిలిచేలా నిర్మాణాన్ని పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారని చెబుతారు. నష్టాలు వచ్చినా పనిని మధ్యలో వదిలిపెట్టకుండా పూర్తి చేయాలనే ఆ నిబద్ధత కాంట్రాక్టర్లలో కూడా సేవాభావం ఉంటుందని తెలియజేస్తుంది.

**బిల్లులు నిలిస్తే కుటుంబాలు ఎలా బతకాలి?**

2017--2023 మధ్య కాలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో, ముఖ్యంగా మిషన్ భగీరథ, మన ఊరు--మన బడి, ఎస్‌డీఎఫ్ వంటి కార్యక్రమాల్లో నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని పాత, కొత్త కాంట్రాక్టర్లపై ఒత్తిడి పెరిగింది.
ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి పనులు పూర్తి చేయాలనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పనులను పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించారు. కానీ పనులు పూర్తయిన తర్వాత రావాల్సిన బిల్లులు సకాలంలో అందకపోవడం వల్ల వారి ఆర్థిక పరిస్థితి మరింత దారుణంగా మారింది.పని పూర్తయింది.. ప్రభుత్వం ఉపయోగించుకుంటోంది.. ప్రజలు అభివృద్ధి ఫలాలను పొందుతున్నారు. కానీ ఆ పనికి డబ్బులు పెట్టిన కాంట్రాక్టర్ మాత్రం అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నాడు.

**ఇది ఎంతవరకు న్యాయం?**

బిల్లులు నెలల తరబడి, సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంటే కాంట్రాక్టర్ బ్యాంకు రుణాలు, ప్రైవేటు అప్పులు, వడ్డీలు ఎలా చెల్లించాలి? కార్మికులకు, సరఫరాదారులకు బకాయిలు ఎలా తీర్చాలి? తన కుటుంబాన్ని ఎలా పోషించాలి?ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక కొంతమంది కాంట్రాక్టర్లు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. వారి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. పిల్లల ఉన్నత చదువులు, ఆడపిల్లల వివాహాలు, కుటుంబ పోషణ.. అన్నీ ప్రశ్నార్థకంగా మారుతున్నాయి.

**ఈ పరిస్థితులకు బాధ్యత ఎవరిది?**

ఒక రైతుకు పంట నష్టం వస్తే ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో పరిహారం అందిస్తుంది. వ్యాపార సంస్థలకు నష్టాలు వస్తే వివిధ రకాల రుణ పునర్వ్యవస్థీకరణలు, ప్రోత్సాహకాలు అందుబాటులో ఉంటాయి. కానీ ప్రభుత్వ పనులు చేసి, ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించిన కాంట్రాక్టర్‌కు రావాల్సిన బిల్లులు ఆలస్యం అయితే.. అతని పరిస్థితిని ఎవరు పట్టించుకోవాలి?కాంట్రాక్టర్ కూడా ఒక కుటుంబాన్ని పోషించే వ్యక్తే. అతనికి కూడా పిల్లలున్నారు. అతనికి కూడా అప్పులు ఉంటాయి. అతని వెనుక కార్మికులు, సరఫరాదారులు, చిన్న వ్యాపారులు ఆధారపడి ఉంటారు. కాబట్టి కాంట్రాక్టర్‌ను కేవలం ఒక పనిని తీసుకున్న వ్యక్తిగా కాకుండా, అభివృద్ధి ప్రక్రియలో భాగస్వామిగా చూడాల్సిన అవసరం ఉంది.

**పార్టీలకు అతీతంగా బకాయిల చెల్లింపు**

ఏ ప్రభుత్వం హయాంలో పని మంజూరైంది? ఏ ప్రభుత్వం హయాంలో పని పూర్తయింది? అనే రాజకీయ భేదాలకు అతీతంగా.. పని పూర్తయిందా లేదా? నాణ్యతా ప్రమాణాలు పాటించబడ్డాయా లేదా? అనే అంశాలను ప్రాతిపదికగా తీసుకుని కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలి.ప్రభుత్వాలు మారవచ్చు. పాలకులు మారవచ్చు. కానీ ప్రజల కోసం నిర్మించిన రహదారులు, పాఠశాలలు, తాగునీటి పథకాలు, భవనాలు మాత్రం ప్రజలకు ఉపయోగపడుతూనే ఉంటాయి. వాటి నిర్మాణంలో పెట్టుబడి పెట్టిన కాంట్రాక్టర్ కుటుంబం మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోవడం సమాజానికి మంచిది కాదు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి ఇప్పటికైనా ప్రభుత్వం చిన్న కాంట్రాక్టర్ల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించాలి. పెండింగ్ బిల్లులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో చెల్లించే చర్యలు చేపట్టాలి. బ్యాంకు రుణాలు, అధిక వడ్డీల అప్పులతో నష్టపోయిన చిన్న కాంట్రాక్టర్లకు ఆర్థికపరమైన ఉపశమనం కల్పించే మార్గాలను పరిశీలించాలి.అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పగించిన కాంట్రాక్టర్లను బలహీన వర్గంగా కాకుండా అభివృద్ధి భాగస్వాములుగా గుర్తించాలి.ప్రభుత్వానికి పేరు రావడానికి పనులు చేసి పెట్టిన కాంట్రాక్టర్లే చివరికి అప్పుల బాధతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం అత్యంత విషాదకరం.ఇకనైనా ప్రభుత్వాలు పట్టింపులకు పోకుండా.. రాజకీయాలకు అతీతంగా.. కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులను వెంటనే విడుదల చేసి, వారి కుటుంబాలను ఆదుకోవాలి. కాంట్రాక్టర్లపై కనికరం చూపండి..అభివృద్ధి పనులు చేసిన వారి కుటుంబాలను బతికించండి

# రాఖీ స్పెషల్ రైలు వచ్చిందోచ్.. రెగ్యులర్ చేయాలంటున్న ప్రజలు





**పార్వతీపురం, 29 ఆగష్టు :** రాఖీ పౌర్ణమి సందర్భంగా రైల్వే శాఖ ఏర్పాటు చేసిన రాఖీ స్పెషల్ రైలు శుక్రవారం పార్వతీపురం రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 12.25 గంటలకు రావాల్సిన రైలు 1.05 గంటలకు స్టేషన్‌కు చేరుకుంది. ఈ ప్రత్యేక రైలు ఈ నెల 28, 29, 30 తేదీల్లో మాత్రమే నడవనుంది.పార్వతీపురం నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులకు ఉదయం 7 గంటల తర్వాత మధ్యాహ్నం 2 గంటల వరకు మరో రైలు సౌకర్యం లేకపోవడం ఇబ్బందిగా మారుతోంది. దీంతో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, వైద్య అవసరాల కోసం విశాఖ వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాఖీ సందర్భంగా నడుపుతున్న ప్రత్యేక రైలును పండుగ రోజులకు మాత్రమే పరిమితం చేయకుండా నిరంతరం రెగ్యులర్‌గా నడపాలని, అలాగే ఉదయం వేళ విశాఖపట్నం వైపు మరిన్ని రైలు సౌకర్యాలు కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# పార్టీ ఆదేశిస్తే చైర్మన్‌గా పోటీకి సిద్ధం: ఇండుపూరు గున్నేష్



**పార్వతీపురం, 29 ఆగష్టు :** మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మున్సిపల్ వైస్ చైర్మన్, ప్రముఖ జ్యువెలరీ వ్యాపారవేత్త ఇందు పూరు గున్నేష్ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణానికి చెందిన వైసీపీ మాజీ, ప్రస్తుత చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని, ఎలాంటి బాధ్యత అప్పగించినా సమర్థంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నానని గున్నేష్ పేర్కొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ వెలుగులు , ఉచిత విద్యుత్ కనెక్షన్లతో ఎన్పీడీసీఎల్ సేవలు

**- చిన్నారుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం: ఎస్ఈ వెల్లడి**




**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 29( పీపుల్స్ న్యూస్)**
చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతోందని ములుగు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి.బిక్షపతి తెలిపారు. సర్కిల్ పరిధిలోని మొత్తం 630 అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించినట్లు వెల్లడించారు.అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు, ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, ఆటలు, అభ్యసన కార్యక్రమాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో దోహదపడుతుందని ఎస్ఈ తెలిపారు.విద్యుత్ కనెక్షన్లు అందుబాటులోకి రావడంతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు, ఇతర విద్యుత్ పరికరాలు సక్రమంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడిందన్నారు. దీంతో చిన్నారులు వేడి, ఉక్కపోత వంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యా, అభ్యసన కార్యక్రమాల్లో పాల్గొనగలుగుతున్నారని తెలిపారు.అలాగే, అంగన్వాడి కార్యకర్తలు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు విద్యుత్ సౌకర్యం ఉపయోగపడుతుందని చెప్పారు. చిన్నారులకు పోషకాహారం తయారీ, తాగునీటి సదుపాయం, పరిశుభ్రత, ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. చిన్నారుల సంక్షేమం, విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత అనుగుణంగా సర్కిల్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడాన్ని సామాజిక బాధ్యతగా భావిస్తోందని ఎస్ఈ తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రం విద్యుత్ వెలుగులతో కళకళలాడేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

ఆదివారం, ఆగస్టు 30, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 4

## బాల సాహిత్యంలో 'మేలిమి బంగారం'.. బి.వి. పట్నాయక్ కలం ప్రత్యేకత



**పార్వతీపురం, 29 ఆగష్టు :** జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల సందర్భంగా పార్వతీపురం మండలం నర్సిపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రముఖ రచయిత బి.వి. పట్నాయక్ రచించిన 'మేలిమి బంగారం' బాల కథల పుస్తకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోను సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాహితీ ప్రముఖులు గంటేడ గౌరునాయుడు, నారంశెట్టి ఉమామహేశ్వరరావు, మంచిపల్లి శ్రీరాములు సంయుక్తంగా పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి పాటోజు బ్రహ్మాజీ రావు రచయిత బి.వి. పట్నాయక్‌ను అభినందించారు. పిల్లల్లో నైతిక విలువలు, ప్రణాళికాబద్ధత, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఇలాంటి బాల సాహిత్య పుస్తకాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. నల్లా బాలకృష్ణ పుస్తక పరిచయం చేస్తూ సైన్స్, ప్రకృతి విజ్ఞానం, మానవీయ విలువలను సంక్షిప్త కథల ద్వారా పిల్లలకు అర్థమయ్యేలా వివరించడం 'మేలిమి బంగారం' ప్రత్యేకతగా పేర్కొన్నారు.కార్యక్రమంలో డా. బెహరా గుంపస్వామి, బెలగాం వేణుగోపాలరావు, ఆర్. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, సాహితీప్రియులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ భాషను అందరూ ఆదరించాలి : ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య



**పెద్దపల్లి, ఆగస్టు 29 :** కమ్మనైన తేట తెలుగు అమ్మ భాషను అందరూ ఆదరించాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఉషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. శనివారం ఉషన్నపల్లి గ్రామంలోని పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పద్యాల పోటీలు, తెలుగు భాషపై క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. తెలుగు భాషా దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ... దేశ భాషల్లో తెలుగు భాషకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. కఠిన హృదయాలను సైతం కరిగించే శక్తి తెలుగు భాషకు ఉందని పేర్కొన్నారు. మూఢనమ్మకాలను తొలగించి వైజ్ఞానిక సమాజాన్ని ముందుకు నడిపించడంలో మాతృభాష కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇతర భాషలతో పోలిస్తే మాతృభాషలో బోధన ద్వారా విద్యార్థులు విషయాలను సులభంగా, సంపూర్ణంగా అర్థం చేసుకోగలరని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఆంగ్ల భాషపై మోజుతో చాలామంది తెలుగు భాషను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాష అభివృద్ధి, విస్తృతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృత, సురేష్ కుమార్, మంద శ్రీవాణి, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్నినో భయంతో పెబ్బేరు సంతలో పశువుల వెల్లువ

### - కబేళాలకు మంచి పాడి పశువులు...
### - కన్నీరుమున్నీరవుతున్న అన్నదాతలు





**పెబ్బేరు,ఆగస్టు 29** ఎల్నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తీవ్ర నీటి ఎద్దడి ఉంటుందన్న భయంతో రైతులు శనివారం పెబ్బేరు పశువుల సంతకు పెద్ద సంఖ్యలో పశువులను విక్రయానికి తీసుకొచ్చారు.పశుదాణా ధరలు ఆకాశాన్నంటడం,పచ్చిగడ్డి దొరకకపోవడంతో పశు పోషణ తమకు గుదిబండగా మారిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వేల రూపాయలు పెట్టి కొన్న పశువులను తప్పని పరిస్థితిలో అతి తక్కువ ధరకే అమ్ముకుంటున్నామని వాపోయారు. సంతకు వస్తున్న వాటిలో సగానికి పైగా మంచి పాడినిచ్చే పశువులే కావడం, అవి కూడా కబేళాలకు తరలిపోవడం బాధాకరమన్నారు.పాల ధర పెరగక, దాణా ఖర్చులు పెరగడంతో నష్టాలు తప్పడం లేదని, సంతలో దళారుల దోపిడీతో సరైన ధర రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పశువులే జీవనాధారంగా బతుకుతున్న తమను ప్రభుత్వం ఆదుకోకపోతే ఉపాధి కోల్పోయి వలస పోవాల్సి వస్తుందని కంటతడి పెట్టారు.

## బారువపేటకు చెందిన పంటపొలాలలో వరినట్లు



**సోంపేట, 29 ఆగష్టు:** శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బారువ గ్రామంలోని బారువ, బారువపేటకు చెందిన పంటపొలాలలో వరినట్లు మండల అగ్రికల్చర్ అధికారి నరసింహ మూర్తి శనివారం పరిశీంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పంట సాగు విధానం తెగుళ్ల నివారణ ఆధునిక వ్యవసాయంపై అవగాహనా కల్పించారు. పంటలకు సరిపడే యూరియా అందిస్తామని అన్నారు. ఈ పరిశీలనలు ఆస్తిటెంట్ ఎఓ నీటిసంగం అధ్యక్షులు సాన కామేష్ వైస్సార్సిపి నాయకులు టి ధర్మారావు సాన రాజేష్ ఖన్నా రైతులు తదితరులు ఉన్నారు.

## ప్రణాళికాబద్ధమైన బోధనతో ఉత్తమ ఫలితాలు సాధించాలి.

- ●జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు.
- ●విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దాలి.
- ●విద్యార్థినులకు నిర్ణీత ఆహార పట్టిక ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి.
- ●సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.







**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 29( పీపుల్స్ న్యూస్)** ప్రణాళికాబద్ధమైన బోధనతో విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు.శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూని యర్ కళాశాలను జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలోని నిఘా కెమెరాల పనితీరు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్న అనంతరం తరగతి గదులను సందర్శించి బోధన తీరును పరిశీలించారు. జూనియర్ కళాశాల విద్యార్థినులకు నిర్వహిస్తున్న యూనిట్ పరీక్షల తీరును పరిశీలించి, పరీక్షల నిర్వహణపై సంబంధిత ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.విద్యార్థినులకు నిర్ణీత ఆహార పట్టిక ప్రకారం నాణ్యమైన, పౌష్టికమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శనివారం ఆహార పట్టిక ప్రకారం అందించాల్సిన భోజన పదార్థాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భోజనం తయారీలో నాణ్యత, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యాభ్యాసం, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వాతి, రికార్డు అసిస్టెంట్ రాజు, సంబంధిత అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి.

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**






**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 29 (పీపుల్స్ న్యూస్)** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఆర్డీఓ కృష్ణవేణి తో కలిసి ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచి ంచారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెం ట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపా రు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి 41900నోటీసుల జనరేట్ చేయబడి10909 నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. 448 నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ ఎం. నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్‌తో పోగొట్టుకున్న ఫోన్లు లభ్యం: బాలానగర్ డివిజన్ ఏసీపీ నరేష్ రెడ్డి





**బాలానగర్ ఆగస్టు 30 ( పీపుల్స్ న్యూస్)** బాలానగర్ ఏసీపీ డివిజన్ పరధిలోని బాలానగర్, అల్లాపూర్, కూకట్పల్లి పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు బాలానగర్ డివిజన్ పోలీసులు ఊరటనిచ్చారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (జజు×=) సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్వాధీనం చేసుకున్న 98 మొబైల్ ఫోన్లను, విలువ రూ. 15 లక్షల 50 వేలు ఉంటుందని, శనివారం ఏసీపీ నరేష్ రెడ్డి తన కార్యాలయంలో బాధితులకు స్వయంగా అందజేశారు. ఫోన్లను తిరిగి పొందిన బాధితులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ... ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఏమాత్రం ఆందోళన చెందవద్దని, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లోని సైబర్ హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. సిఈఐఆర్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా పోయిన ఫోన్ల వివరాలను నమోదు చేస్తే, సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని త్వరగా గుర్తించి యజమానులకు అప్పగిస్తామని తెలిపారు.అనంతరం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించి ఫోన్లను రికవరీ చేసిన బాలానగర్ సీఐ ప్రశాంత్, అల్లాపూర్ సీఐ నవీన్ కుమార్, కూకట్పల్లి సీఐ స్వామి గౌడ్, డీఐలు బానోత్ సక్రమ్, శేఖర్ రెడ్డి, క్రైమ్ టీమ్ ఏఎస్ఐ హనుమయ్య, కానిస్టేబుల్ లను ఇతర సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

## అపరమేధావి డా. దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**ఖమ్మం/ఆగస్ట్29/(పీపుల్స్ న్యూస్)** నేలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం నాడు అపరమేధావి డా. దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో అభిమానులు కేక్ కటింగ్ చేసి ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. దివ్యమూర్తి హాజరయ్యారు. ఈ సంధర్భంగా దివ్యమూర్తి మాట్లాడుతూ హాకీ మహావీరుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా ఈయొక్క క్రీడా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని,క్రీడలు శరీరానికి బలాన్ని మనసుకు ఉల్లాసాన్ని ఇస్తాయని, క్రీడలు క్రమశిక్షణకు కృషికి పునాది అని,క్రీడలు ఐక్యతను స్నేహాన్ని పెంపొందిస్తాయని, క్రీడల యొక్క గొప్పతనాన్ని క్రీడాకారులు మరియు ప్రజలు తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, జాతీయ సామాజిక అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు,అభిమానుల సంఘం రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ వడ్లమూడి శ్రీనివాసరావు,అభిమానుల సంఘం నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొల్లికొండ పిచ్చయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పొట్ట పింజర బాలస్వామి, బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందుల పిచ్చికారి లో జాగ్రత్తలు తీసుకోవాలి.పెద్దపల్లి రామ్మూర్తి ప్రజ్వల్- సీ.ఈ ఓ

- రైతులు పురుగుమందు కొనుగోలులో తప్పనిసరిగా డీలర్లులు సలహాలు సూచనలు అందించాలి
- అనుముల శ్రీనివాస్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్







ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్)
రైతులందరూ పిచికారి సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజ్వల్- సీ.ఈ.ఓ పెద్దపల్లి రామ్మూర్తి అన్నారు. శనివారం రోజున ములుగు మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం పి యు మేనేజర్ పేరాల రాము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి పురుగు మందుల డీలర్లు ు రైతులకి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రజ్వల్ సీఈవో పెద్దేపల్లి రామ్మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..., రైతులు ఆరోగ్య సమస్యలు తలెత్తడానికి ముఖ్యమైన కారణం రైతులందరూ పంటలపై రసాయనిక పురుగుమందుల విచక్షణ రహితంగా పురుగుమందులు స్ప్రే చేయడం వలన పురుగుమందు అవశేషాలు శరీరంలోకి వెళ్లి అనారోగ్యానికి తలెత్తి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధులు తలెత్తడానికి అవకాశాలుంటాయి అన్నారు ముఖ్యంగా అత్యంత విషపూరితమైన పురుగు మందుల వల్ల మనుషులకు జన్యుపరమైన లోపాలు పునరుత్పత్తి కారకాలకు దారితీస్తాయి అందువల్ల రైతులందరూ పురుగుమందులు పిచికారి సమయంలో తప్పకుండా వ్యక్తిగత రక్షణ దుస్తులను ( పి పి ఈ)ధరించి పురుగు మందు పిచికారి చేయాలని అన్నారు. రైతులు పురుగు మందుకోనే సమయంలో డీలర్ల యొక్క సలహాలు సూచనలు తప్పక పాటించాలి అనుముల శ్రీనివాస్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ...రైతులు డీలర్లు దగ్గర పురుగుమందుల కొనుగోలు విషయంలో డీలర్స్ ల సలహాలు సూచనలు తీసుకోవాలని వారు అందించేటువంటి సమాచారం తూచ తప్పకుండా ఆచరించాలని తక్కువ సామాన్య గల విష ప్రభావాల గల పురుగు మందులను పంటలపై పిచికారి చేయాలని సలహాలు అందించాలని పురుగుమందులు కొనే సమయంలో తప్పకుండా కరపత్రాలను చదివి వాటికి సంబంధించిన వివరాలను రైతులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణు మండల డీలర్లు వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి ఎం.ఐ.స్ ఆఫీసర్ అక్కల రమేష్ , ,వివిధ గ్రామాల పురుగుమందుల షాపు ల యాజమాన్యులు డీలర్లు బీసీఐ రైతులు టెక్నికల్ కో-ఆర్డినేటర్ సుదీర్,ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది, రమేష్ ,కార్తీక్ యాదవ్,నాగమణి, దివ్య,తిరుపతమ్మ, తిరుమల, ప్రతిభ అరుణ్, వెంకటేష్, మధుకర్ వివిధ గ్రామ రైతులు బిసిఐ ఫ్యామిలీ మెంబర్స్ వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ భాష దినోత్సవ వేడుకలు



సోంపేట, 29 ఆగష్టు : శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బారువ గ్రామం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ క్రీడా మరియు మాతృ భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కళాశాలలో ప్రిన్సిపాల్ డా.డి. రామారావు మాట్లాడుతూ.తెలుగు మాతృభాష ఆలోచనలను పదును పెడితే, క్రీడలు



గెలుపోటములను సమానంగా స్వీకరించే మనోధైర్యాన్ని ఇస్తాయని వక్తలు పేర్కొన్నారు. గిడుగు రామ్మూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్ ఆదర్శాలను విద్యార్థులు పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి రామారావు ఫిజికల్ డైరెక్టర్ కె రామారావు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర ధరల పెరుగుదలతో సామాన్యులపై భారం మోపొద్దు: అలజంగి జోగారావు



పార్వతీపురం, 29 ఆగషు:
నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోందని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మరింతగా ధరలు పెరిగితే సామాన్యుల జీవనం భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిత్యావసర సరుకుల ధరలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఉపశమనం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని జోగారావు హెచ్చరించారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.

- అనుసంధాన రహదారులను పూర్తి చేసి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.
- అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి







జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు అవసరమైన రోడ్డు భద్రతా చర్యలను పటిష్టంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి అధ్యక్షతన నూతన కలెక్టరేట్ తన ఛాంబర్ లో రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై మల్లంపల్లి, పందికుంట, యువజన శిక్షణ కేంద్రం, జాకారం, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంతాల్లో అవసరమైన చోట్ల వేగ నియంత్రణ పట్టీలు, సూచిక బోర్డులు,రేడియం స్టికర్లు, ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జాతీయ రహదారికి అనుసంధానమయ్యే రహదారుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆయా అనుసంధాన ప్రాంతాల వద్ద వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా సూచిక, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఆర్ టి ఓ ఈశ్వర్ సింగ్ ఠాగూర్, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, ఎక్సైజ్ సి ఐ సుధీర్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంపత్, ఆర్టీ సి, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో పునర్జన్మ పొందండి.. ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపండి



పార్వతీపురం, 29 ఆగష్టు :జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నర్సిపురం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నేత్రదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. విజయలక్ష్మి పాల్గొని నేత్రదాన ప్రాముఖ్యతను వివరించారు. ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రదానం చేసి అంధత్వ నివారణకు తమ వంతు కృషి చేయాలని కోరారు.జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డా. జగన్ మోహన్ రావు కంటి చూపు సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేత్రదానంపై ఉన్న అపోహలను వివరించారు. జిల్లా నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి మాట్లాడుతూ మరణానంతరం శరీరంలో దానం చేయగల ముఖ్యమైన అవయవాల్లో నేత్రాలు కూడా ఉన్నాయని, నేత్రదానం ద్వారా మరొకరికి చూపును అందించి పునర్జన్మ పొందినట్లవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, సీఆర్పీ అనురాధతో పాటు పలువురు ఉపాధ్యాయులు నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చి అంగీకార పత్రాలను జిల్లా అంధత్వ నివారణ సంస్థకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డా. శ్రీరాములు, ఎంఎల్‌హెచ్‌పీ రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యక్తి పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా.. రూ.95 వేల సైబర్ మోసం

- కంచన్‌బాగ్ పోలీసుల దర్యాప్తుతో మధ్యప్రదేశ్‌లో నిందితుడి అరెస్ట్

హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్)
ప్రముఖ వ్యక్తి పేరు, ఫొటోను ఉపయోగించి నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించి, వాట్సాప్ ద్వారా పరిచయం చేసుకుని రూ.95 వేల నగదును మోసపూరితంగా బదిలీ చేయించుకున్న నిందితుడిని కంచన్‌బాగ్ పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌లోని షియోపూర్ జిల్లా జవదేశ్వర్ గ్రామానికి చెందిన గోలు బైరవా అలియాస్ గోలు బెర్వా, తండ్రి సురేష్ బైరవా, ఒక ప్రముఖ వ్యక్తి పేరు, ఫొటోతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతాను సృష్టించాడు. అనంతరం వాట్సాప్ ద్వారా ఫిర్యాదుదారుడు సయ్యద్ ఫిరాసత్ హుస్సేన్‌ను సంప్రదించాడు.తాను సుమిత్ కుమార్, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం అధికారిగా పరిచయం చేసుకున్న నిందితుడు.. పేదలకు ఫర్నిచర్‌ను విరాళంగా అందించనున్నట్లు నమ్మించాడు. అనంతరం వివిధ కారణాలతో ఫిర్యాదుదారుడి నుంచి రూ.95,000 నగదును బదిలీ చేయించుకుని మోసానికి పాల్పడ్డాడు.ఈ ఘటనపై కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లో నేర సంఖ్య 210/2026 కింద భారతీయ న్యాయ సంహితలోని 318(4), 319(2) సెక్షన్లతో పాటు సమాచార సాంకేతిక చట్టం--2008లోని 66(సి), 66(డి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.



**సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికల గుర్తింపు**

కేసు దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన పోలీసులు నిందితుడి కదలికలు మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఉన్నట్లు గుర్తించారు. రాజేంద్రనగర్ డీసీపీ అనుమతితో, చాంద్రాయణగుట్ట ఏసీపీ పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి నిందితుడి ఆచూకీ కోసం పంపించారు. సబ్‌ఇన్‌స్పెక్టర్ మల్లెమోని శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ సి. రవీందర్, కానిస్టేబుల్ ఎం. మహేందర్‌లతో కూడిన ప్రత్యేక బృందం స్థానిక పోలీసుల సహకారంతో రహస్యంగా విచారణ చేపట్టింది. సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడి కదలికలను నిరంతరం పరిశీలించింది.పోలీసుల నుంచి తప్పించుకునేందుకు నిందితుడు తరచూ ప్రాంతాలను మార్చుకున్నప్పటికీ, ప్రత్యేక బృందం అతని కదలికలను మధ్యప్రదేశ్, రాజస్థాన్ ప్రాంతాల్లో నిరంతరం గుర్తిస్తూ వచ్చింది.

**నగదు తీసుకునేందుకు బ్యాంకుకు రాగా పట్టివేత**

ఈ క్రమంలో ఆగస్టు 25న సుమారు రూ.91 వేల నగదును ఉపసంహరించుకునేందుకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖకు నిందితుడు వచ్చిన సమయంలో అతని ఆచూకీని గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఆర్థిక లావాదేవీలు, టెలికాం వివరాలు, డిజిటల్ ఆధారాలను విశ్లేషిస్తూ, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక బృందం సమన్వయంతో చేసిన దర్యాప్తు నిందితుడి అరెస్టులో కీలకంగా మారిందని పోలీసులు తెలిపారు. కేసులో తదుపరి దర్యాప్తు, చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి.

**నకిలీ సామాజిక మాధ్యమ ఖాతాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

నకిలీ సామాజిక మాధ్యమ ఖాతాలు, ఇతరుల పేర్లు, ఫొటోలు ఉపయోగించి మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కంచన్‌బాగ్ పోలీసులు సూచించారు.సామాజిక మాధ్యమాలు లేదా సందేశాల అనువర్తనాల ద్వారా వచ్చే నగదు అభ్యర్థనలను సరైన ధృవీకరణ లేకుండా నమ్మి డబ్బులు బదిలీ చేయవద్దని హెచ్చరించారు. ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత లేదా సున్నితమైన సమాచారాన్ని తెలియని వ్యక్తులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ నేరాల సహాయవాణికి సమాచారం అందించాలని, అలాగే జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

# ధరల భారంతో సామాన్యుడి జీవనం భారంగా మారింది: ఆర్.వి.ఎస్. కుమార్



పార్వతీపురం, 29 ఆగష్టు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఎస్. కుమార్ విమర్శించారు. నిత్యావసర వస్తువులు, పప్పులు, నూనె, పంచదార ధరలు భారీగా పెరిగాయని అన్నారు. పేదలకు అనుకూలంగా ఉండాల్సిన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతూ ప్రజలపై భారాలు మోపుతున్నాయని ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నిత్యావసర ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆదివారం, ఆగస్టు 30, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

## విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, గౌరవ సలహాదారుడిగా నియమితులైన నర్వ మండల యువకుడు రాఘవేంద్ర



**నర్వ, 29 ఆగష్టు :** మండల పరిధిలోని లక్కర్ దొడ్డి గ్రామానికి చెందిన విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గౌరవసలహాదారుడిగా నర్వ మండల యువకుడు రాఘవేంద్ర నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రభుత్వం గుర్తింపు పొందిన చారిటబుల్ ట్రస్ట్ అని, వికసిత్ భారత్ కోసం యువతకు సాధికారత అనే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు వికసిత్ భారత్ 2047 నిర్మాణంలో భాగస్వాములై యువతను సాధికారత వైపు నడిపించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సంస్థ బలోపేతంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో విద్యాఉపాధి నైపుణ్యాభివృద్ధి నాయకత్వ వికాసం పై కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో త్వరలోనే హైదారాబాద్ లో జాతీయ సమావేశాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో యాంకి గ్రామానికి చెందిన ఎస్ఐ శేఖర్ ఎన్నిక




**నర్వ, 29 ఆగష్టు :** మండల కేంద్రంలోని యాంకి గ్రామానికి చెందిన గద్వాల జిల్లా ఎస్సై ఆఫీసర్ల తరఫున అభ్యర్థిగా జిల్లా పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో పోలీస్ లాఠీ గుర్తుపై పోటీ చేసి ఘన విజయం సాధించిన నర్వ మండల యాంకి గ్రామానికి చెందిన ఎస్ఐ రైచూర్ శేఖర్ ఈ ఎన్నికల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా డీఎస్పీ మొగులయ్య చేతులు మీదుగా సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ శేఖర్ కు యాంకి గ్రామ ప్రజలు శేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గిరిజన సర్పంచ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ గారిని సన్మానించిన నాయకులు



**తుర్కపల్లి ఆగస్టు 29 న్యూస్**
తుర్కపల్లి మండల కేంద్రంలో గిరిజన సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితులైన భూక్య సంతోష్ నాయక్ గారినీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన... తాజా మాజీగ్గా వైస్ చైర్మన్ భీకు నాయక్ గారు మరియు సర్పంచ్ సున్నాల రఘు ,జుఖిఎం డైరెక్టర్ హనుమంతు నాయక్,మాజీ సర్పంచ్ సురేష్ నాయక్, ఉపసర్పంచ్ వెంకటేష్ నాయక్, వఞ ఉప్ప సర్పంచ్ పాండు నాయకులు, భూక్య రాజు వార్డ్ మెంబెర్స్, యువజన నాయకులు బాలు యాదవ్, రాజు యాదవ్, విజయ్,ఉపేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు, వారు మట్లాడుతూ ఉద్యమాల నుంచి వచ్చి ఈరోజు ఇంత చిన్న వయసులో ప్రజల యొక్క ఆశీస్సులతో సర్పంచ్ గా గెలిచి ఇంతటి స్థాయికీ చేరుకున్న తమ్ముడు సంతోష్ నాయక్ భవిష్యత్తులో మున్ముందు మరిన్ని పదవులు పొందాలని ఉన్న స్థాయి చేరుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్టు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సంతోష్ నాయక్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

## క్రీడల అధికారి కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా

**- జిల్లా క్రీడల అధికారి వై. దామోదర్ రెడ్డికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళా అధికారులు**



**కలెక్టరేట్ ఆగస్టు 29**
జిల్లా క్రీడల అధికారి కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా అధికారులు, సిబ్బంది జిల్లా క్రీడల అధికారి వై. దామోదర్ రెడ్డితో పాటు శాఖ అధికారులకు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.రాఖీ పౌర్ణమి అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలను పెంపొం దించే పండుగగా భావిస్తారని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. అనంతరం అందరు శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు పంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖకు చెందిన అధికారులు, ఉద్యోగులు, మహిళా సిబ్బంది పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి వేడుకలు కార్యాల యంలో ఆత్మీయ వాతావరణాన్ని నెలకొల్పాయి.

### గాజులరామారం సర్వే నంబర్ 468పై

# కబ్జాదారుల కన్ను..!

- ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్నా రెవెన్యూ అధికారుల మౌనం ఎందుకు?
- కాపాడాల్సిన అధికారులే చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు







**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్)**



కుత్బుల్లాపూర్ రెవెన్యూ మండల పరిధిలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గాజులరామా రం ప్రాంతంలోని సర్వే నంబర్ 468లో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖపై ఉన్న ప్పటికీ, సర్వే నంబర్ 468లో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తు న్న ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకో కపోవ డం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ భూమిని గుర్తిం చి హద్దులు ఏర్పాటు చేయడం, ఆక్రమణలను అడ్డుకో వడం, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యమా .. కబ్జాదారులకు సహకారమా?**

ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టకపోవడం వెనుక కారణమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులే కబ్జాదారులకు సహకరిస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భూమి ప్రభుత్వానికి చెందినదైతే ఆక్రమణలను అడ్డుకోవడంలో ఆలస్యం ఎందుకు జరుగుతోంది? ఇప్పటికే ఆక్రమణలు జరిగి ఉంటే వాటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేశారా? అనే ప్రశ్నలకు రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

**ఉన్నతాధికారులు దృష్టి సారించాలి**

సర్వే నంబర్ 468 భూమిపై తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి, రెవెన్యూ రికార్డులను పరిశీలించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూమి అని నిర్ధారణ అయితే వెంటనే హద్దులు నిర్ణయించి, ప్రభుత్వ భూమిగా సూచించే బోర్డులు ఏర్పాటు చేసి, ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహించారా? ఆక్రమణదారులకు ఎవరైనా అండగా నిలిచారా? అనే అంశాలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసు కురావాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నదన్న ఆరోపణలపై రెవెన్యూ శాఖ ఎప్పుడు స్పం దిస్తుంది?సర్వే నంబర్ 468ను కాపాడేందుకు అధికారులు ఎలా ంటి చర్యలు తీసుకుంటారు?అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

# భూ మోసం కేసులో రియల్ ఎస్టేట్ వ్యాపారి అరెస్ట్

- రూ.3 లక్షలు తీసుకుని 80 గజాల స్థలంద రిజిస్ట్రేషన్ చేయలేదని ఆరోపణ
- బాలానగర్‌కు చెందిన మజర్ ఖాన్‌పై సూరారం పోలీసుల చర్య
- గతంలోనూ 9 భూ వివాదాలు, మోసం కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసుల వెల్లడి.



స్థలం విక్రయిస్తానని నమ్మించి రూ.3 లక్షలు తీసుకుని స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయకుండా, డబ్బులు తిరిగి ఇవ్వలేదన్న ఫిర్యాదుతో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని సూరారం పోలీసులు అరెస్ట్ చేశారు. సూరారం పోలీసుల వివరాల ప్రకారం.. క్రైమ్ నంబర్ 621/2026, BNS సెక్షన్ల 318(4) r/w 316(2) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల కథనం ప్రకారం.. కైసర్ నగర్‌కు చెందిన రామ తులసి 2019లో కైసర్ నగర్‌లో 80 చదరపు గజాల స్థలాన్ని విక్రయిస్తానని మజర్ ఖాన్ హామీ ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థలం కోసం ఆమె నుంచి మజర్ ఖాన్ రూ.3,00,000 నగదుగా తీసుకున్నాడని తెలిపారు.అయితే నగదు తీసుకున్న తర్వాత స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో పాటు తీసుకున్న మొత్తాన్ని కూడా తిరిగి ఇవ్వలేదని ఫిర్యాదుదారు ఆరోపించారు. స్థలం లేదా డబ్బులు తిరిగి ఇవ్వాలని పలుమార్లు కోరినప్పటికీ స్పందించకపోవడంతో చివరకు సూరారం పోలీసులను ఆశ్రయించినట్లు పోలీసులు తెలిపారు.ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, అందిన సమాచారంతో మజర్ ఖాన్ (51), రియల్ ఎస్టేట్ వ్యాపారి, బాలానగర్ నివాసిని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా న్యాయ రిమాండ్‌కు పంపినట్లు సూరారం సీఐ తెలిపారు.

**గతంలోనూ 9 కేసులు.. రౌడీషీట్ కూడా!**

మజర్ ఖాన్‌కు గతంలోనూ భూ వివాదాలు, భూ మోసాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మియాపూర్, జీడిమెట్ల, సూరారం, దుండిగల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 9 కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో మజర్ ఖాన్‌పై రౌడీ షీట్ కూడా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

**భూ మోసాలపై ఉక్కుపాదం**

సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో భూ కబ్జాలు, మోసాలు, అక్రమ భూ లావాదేవీలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సూరారం సీఐ స్పష్టం చేశారు. భూముల విషయంలో మోసాలకు గురైన బాధితులు పోలీసులను ఆశ్రయించాలని, అక్రమ లావాదేవీలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. భూమి పేరుతో డబ్బులు తీసుకుని మోసాలకు పాల్పడితే ఎంతకాలమైనా చట్టం నుంచి తప్పించుకోలేరనే సంకేతాన్ని మజర్ ఖాన్ అరెస్ట్ మరోసారి స్పష్టం చేస్తోంది.

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ఆదివారం,
ఆగస్టు 30, 2026



# ఇన్‌స్టాగ్రామ్‌లో ఉమ్రా ప్యాకేజీల పేరుతో మోసం

**●రూ.3.50 లక్షలు వసూలు చేసి వీసా, ప్రయాణ పత్రాలు ఇవ్వకుండా పరార్.. ఒకరు అరెస్ట్**

హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్)
సోషల్ మీడియా వేదికగా ఉమ్రా యాత్ర ప్యాకేజీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ముఠా గుట్టును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో ఒక నిందితుడిని అరెస్ట్ చేయగా, మరో నిందితుడు దుబాయ్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి నుంచి ఒక సెల్‌ఫోన్‌తో పాటు కేసుకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.
పోలీసుల వివరాల ప్రకారం.. ఇన్‌స్టాగ్రామ్‌లో »»tours_2_Umrah పేరుతో నకిలీ ప్రకటనలు ఇస్తూ ఉమ్రా యాత్ర ప్యాకేజీలను అందిస్తున్నట్లు నిందితులు ప్రచారం చేసేవారు. మాదాపూర్‌లోని ఆర్బిట్ టవర్స్‌ను కేంద్రంగా చేసుకుని ట్రావెల్ వ్యాపారం నిర్వహిస్తూ, సోషల్ మీడియాలో ప్రకటనలు చూసి సంప్రదించిన బాధితులను నేరుగా కలిసి నమ్మించి డబ్బులు వసూలు చేసేవారు. ఈ వ్యవహారంపై మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 164/2026, దీఛీూ 318(4), 316(2), IT Act సెక్షన్ 66ఱ కింద కేసు నమోదైంది.



**రూ.3.50 లక్షలు చెల్లించిన బాధితుడు**
రాఘవేంద్ర కాలనీకి చెందిన ఇంజనీర్ జీషాన్ సాద్ (31) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాబోయే రంజాన్ మాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఉమ్రా యాత్రకు వెళ్లేందుకు సిద్ధమైన ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో "శీబతీంబ2బిఖఎతీఝష్ర" పేజీలోని ప్రకటనను చూశారు. అందులో ఉన్న ఫోన్ నంబర్‌కు సంప్రదించగా, అవతలి వ్యక్తి తన పేరు సయ్యద్ అఫ్సరుద్దీన్‌గా పరిచయం చేసుకున్నాడు. ఉమ్రా యాత్రకు సంబంధించిన ఏర్పాట్లకు రూ.4 లక్షలు ఖర్చవుతాయని నమ్మబలకడంతో బాధితుడు విడతలవారీగా రూ.3.50 లక్షలు బదిలీ చేశాడు. డబ్బులు తీసుకున్న అనంతరం నిందితుడు వీసా, ప్రయాణ పత్రాలు అందించకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి మోసానికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు.

**మరికొందరి నుంచి కూడా డబ్బుల వసూలు**
దర్యాప్తులో ఇదే తరహాలో మరికొందరిని కూడా నిందితులు మోసం చేసి లక్షలాది రూపాయలు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. కేసులో ూా-1 సయ్యద్ అఫ్సరుద్దీన్ మెదక్‌కు చెందిన వ్యక్తిగా, ప్రస్తుతం దుబాయ్‌లో ఉండి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ూా-2 మహమ్మద్ ఇమ్రాన్ (30) బహదూర్‌పురాకు చెందిన ఫొటోగ్రాఫర్‌గా గుర్తించారు. ఇమ్రాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

**సోషల్ మీడియా ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలి**
ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా వేదికల్లో కనిపించే ఉమ్రా యాత్ర, ట్రావెల్ ప్యాకేజీల ప్రకటనలను పూర్తిగా పరిశీలించకుండా నమ్మి డబ్బులు చెల్లించవద్దని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ప్రజలకు సూచించారు. సంబంధిత సంస్థకు సంబంధించిన నమోదు, చిరునామా, అనుమతులు, గత రికార్డు, ప్రయాణ పత్రాలు, చెల్లింపుల వివరాలు వంటి వాటిని ముందుగా ధృవీకరించుకున్న తర్వాతే నగదు చెల్లించాలని సూచించారు. ఈ ఆపరేషన్‌ను రాజేంద్రనగర్ డివిజన్ డీసీపీ ూ. శ్రీనివాస్, చాంద్రాయణగుట్ట ఏసీపీ ూా. సుధాకర్ పర్యవేక్షణలో మైలార్‌దేవ్‌పల్లి ూనూ జష్ట. శ్రీనివాస్, ఱ× మక్సూద్ అలీ, సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

# ఆరోగ్యంతో పాటు సామాజిక బాధ్యతా భావం అవసరం

**●5కే పరుగు కార్యక్రమంలో 6,100 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు**

**●సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్**












సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 29( పీపుల్స్ న్యూస్)
ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు సామాజిక బాధ్యతపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అన్నారు. రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌ఎండీసీ హైదరాబాద్ మారథాన్‌–2026లో భాగంగా నిర్వహించిన 5 కిలోమీటర్ల పరుగు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. హెచ్ఐసీసీ నుంచి హైటెక్స్ వరకు నిర్వహించిన ఈ పరుగు కార్యక్రమంలో సుమారు 6,100 మంది రన్నర్లు, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. "ఒక మంచి కారణం కోసం పరుగు" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. క్రమం తప్పకుండా పరుగు, నడక వంటి వ్యాయామాలు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావడం ద్వారా సమాజంలో సేవాభావాన్ని మరింత పెంపొందించవచ్చని పేర్కొన్నారు.

**'సెల్‌ఫోన్ వద్దు.. పుస్తకమే ముద్దు'**
పిల్లలు సెల్‌ఫోన్లకు ఎక్కువ సమయం కేటాయించకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకునేలా "సెల్‌ఫోన్ వద్దు -- పుస్తకమే ముద్దు" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని సీపీ అన్నారు. అవసరమైన పిల్లలకు కథల పుస్తకాలు, ఇతర పుస్తకాలు, రాత సామగ్రిని అందించడం ద్వారా వారిలో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు జ్ఞానాన్ని విస్తరించేందుకు దోహదపడుతుందని తెలిపారు.

**'100 మంది.. రూ.100 చొప్పున.. ఒక గొప్ప మార్పు'**
రోహిణి ఫౌండేషన్ చేపట్టిన '100 మంది -- రూ.100 చొప్పున -- ఒక గొప్ప మార్పు' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి చిన్న సహకారం కూడా సమాజంలో పెద్ద సానుకూల మార్పుకు దోహదపడుతుందనే సందేశాన్ని అందించారని సీపీ పేర్కొన్నారు. సమిష్టి భాగస్వామ్యం, సామాజిక బాధ్యత, సేవాభావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, సీసీఎంసీ కమిషనర్ సృజన, విద్యార్థులు, రన్నర్లు, సామాన్య ప్రజలు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నప్పటికీ నిర్వాహకులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా ముగిసిందికార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రోహిణి ఫౌండేషన్ నిర్వాహకులు, హైదరాబాద్ మారథాన్ నిర్వాహకులు, రన్నర్లు, విద్యార్థులు, ప్రజలు, సైబరాబాద్ పోలీసు సిబ్బందికి పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

# చేగుంటలో భక్తిశ్రద్ధలతో లలితా సహస్రనామ పారాయణం: ప్రత్యేక పూజలు చేసిన మహిళలు




చేగుంట, ఆగస్టు 29
చేగుంట మండల కేంద్రంలోని ప్రసిద్ధ సంతాన నాగదేవత దేవాలయంలో శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని మహిళలు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మ్యాకల వరలక్ష్మి జయరాములు సమక్షంలో సుమారు 30 మందికి పైగా ముత్తైదువులు ఆలయంలో సామూహికంగా శ్రీ లలితా సహస్రనామ పారాయణం, లింగాష్టకం, లలితా చాలీసాలను అత్యంత భక్తిశ్రద్ధలతో పఠించారు. పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంటా శుభాలు కలగాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేశారు. అనంతరం ఆలయ ధర్మకర్త మ్యాకల వరలక్ష్మి జయరాములు మాట్లాడుతూ సంతాన నాగదేవత ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటే సంతానలేమితో బాధపడే వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని, వివాహం కాని యువతీయువకులకు శీఘ్ర వివాహ యోగం సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

చేగుంట, ఆగస్టు 29
పోతాన్ శెట్టిపల్లి గ్రామానికి చెందిన చేపూరి దాసు (46) తండ్రి పోచయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వ్యవసాయం చేస్తున్న దాసు ఈనెల 22న పని నిమిత్తం బైకుపై తూప్రాన్ వెళ్లి తిరిగి వస్తుండగా మాసాయిపేట గ్రామ శివారులోని బంగారమ్మ గుడి సమీపంలో బైకు అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. తలకు తీవ్ర గాయం కావడంతో చేగుంటలోని ఆర్విఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. మృతుని తమ్ముడు చేపూరి వెంకటి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




మెదక్,ఆగస్టు,29,
ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిఅన్నారు. శనివారం, హైదరాబాద్ నుంచి ఉన్నతా ధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ,ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుంచి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటు లో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ వివరిస్తూ.జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని సీఈఓకు, కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ ఆర్డీవో రమదేవి, ఎలక్షన్ సూపరింటెంట్ గఫార్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు..

ఆదివారం, ఆగస్టు 30, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక


# రెడ్డిపల్లి కాలనీలో చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు




**చేగుంట, ఆగస్టు 29**
లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో రెడ్డిపల్లి కాలనీ ప్రాథమిక పాఠశాల వద్ద శనివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.మల్లారెడ్డి హాస్పిటల్, సూరారం సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ రుత్విక్ గౌడ్ ఎస్ పటేల్, డాక్టర్ కె పద్మజ వినోద్, మార్కెటింగ్ మేనేజర్ పవన్ వైద్య సేవలు అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం, డిస్ట్రిక్ట్ హెల్త్ క్యాంప్స్ చైర్మన్ స్వర్గం సిద్దిరాములు పర్యవేక్షణలో ఈ క్యాంపు జరిగింది.ఈ శిబిరంలో సుమారు 180 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య పరిరక్షణ, ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యతపై వైద్యులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం, కార్యదర్శి బుర్కా నాగరాజు, డిస్ట్రిక్ట్ సెక్రటరీలు ధ్యావ లింగమూర్తి, ఆకుల సుఖేందర్, హెల్త్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ స్వర్గం సిద్ధిరాములు, ఎన్విరాన్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఒంటరి రామిరెడ్డి, దాసోజు వీరబ్రహ్మం, ఫాస్ట్ ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్, ఆకుల సంజీవ్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని అధ్యక్షులు రాజనకు రామచంద్రం తెలిపారు.

# చేగుంట 14వ వార్డులో లో-వోల్టేజీ సమస్య

**- కొత్త ట్రాన్స్ఫార్మర్ కు స్థల పరిశీలన**



**చేగుంట ఆగస్టు 29**
చేగుంట పట్టణంలోని 14వ వార్డులో తీవ్ర లో-వోల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై వార్డు సభ్యులు ఆకుల సుఖేందర్ గత బుధవారం విద్యుత్ ఏఈ వెంకటప్ప రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.వినతికి స్పందించిన ఏఈ వెంకటప్ప రెడ్డి శుక్రవారం 14వ వార్డులో పర్యటించి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి వార్డు ప్రజల లో-వోల్టేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ పరిశీలన కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల సుఖేందర్, కాంట్రాక్టర్ విశ్వేశ్వర్, ఆది సురేందర్, లైన్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడలు

**- సెప్టెంబర్ 1 నుండి 3 వరకు**




**చేగుంట, ఆగస్టు 29**
చేగుంట మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలను సెప్టెంబర్ 1 నుండి 3 వరకు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి నీరజ, మండల పీడీ శారద తెలిపారు.స్థానిక టీజీఎంఎస్ పాఠశాలలో ఈ క్రీడలు జరగనున్నాయి. అండర్-17, అండర్-14 బాలబాలికలకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు.షెడ్యూల్ సెప్టెంబర్ 1న వాలీబాల్, 2న కబడ్డీ, 3న ఖో-ఖో పోటీలు నిర్వహిస్తారు.ఈ క్రీడలకు జెడ్పీహెచ్ఎస్ చేగుంట పీడీ శారద ఇన్చార్జిగా వ్యవహరిస్తారు. అండర్-17కు 1-1-2010 తర్వాత, అండర్-14కు 1-1-2013 తర్వాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల బాధ్యులు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం

**- 45 మొక్కలు నాటింపు**



**చేగుంట, ఆగస్టు 29**
లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో శనివారం రెడ్డిపల్లి కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు.ఎన్విరాన్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఒంటరి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో 45 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం, కార్యదర్శి బుర్కా నాగరాజు, డిస్ట్రిక్ట్ సెక్రటరీలు ధ్యావ లింగమూర్తి, ఆకుల సుఖేందర్, హెల్త్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ స్వర్గం సిద్ధిరాములు, దాసోజు వీరబ్రహ్మం, ఫాస్ట్ ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్, ఆకుల సంజీవ్, ఉప సర్పంచ్ స్వామి, వార్డు మెంబర్ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 09వ, తేదీన వరంగల్ జిల్లా కేంద్రంలో జరుగు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి జాతీయస్థాయి మండల అధ్యక్షుల అధికార ప్రతినిధుల మహాసభను జయప్రదం చేయండి.

**● వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్**

**వరంగల్ /ఖమ్మం/ఆగస్ట్29/(పీపుల్స్ న్యూస్)**
సెప్టెంబర్ 09వ, తేదీన వరంగల్ జిల్లా కేంద్రంలో జరుగు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు అధికార ప్రతినిధుల జాతీయస్థాయి మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరు ఆనందరావు మాదిగ పిలుపు నిచ్చినారు నల్లబెల్లి మండల పరిధిలోని శనిగారం ముచ్చింపల్లి గ్రామాలలో గ్రామ ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి నూతల కమిటీల నిర్మాణ సభలు నల్లబెల్లి మండల ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షులు పరికరత్నం మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశాలలో ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడి నారు ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ మాట్లాడుతూ భారతీయ కుల సమాజంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కరు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు అవకాశాలు ఇప్పటివరకు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని అవి రావాలి అంటే మహానీయులు గౌతమ బుద్ధ అశోక్ సామ్రా ట్ సంతు రవిదాస్ గురుదాస్ మరియు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే అంబేద్కర్ జగ్జీవన్ రాము కాన్సిరాములు కలలు గన్న సమసమాజ నిర్మాణ స్థాపన జరిగితే తప్ప అవి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి వచ్చే పరిస్థితి ఏమాత్రం లేదని అవి అందుబాటులోకి రావాలంటే సమ సమాజ నిర్మాణ స్థాపన జరిగితే తప్ప వచ్చే అవకాశం లేదని అందులో భాగంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సమసమాజ నిర్మాణ స్థాపన కోసం మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతున్న సందర్భంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పీడత వర్గాల ప్రజలు మేల్కొని సమసమాజ నిర్మాణ స్థాపన కోసం మహనీయులు కలలు కన్న ఆ రాజ్య స్థాపన కోసం అందరూ కలిసికట్టుగా కలిసి రావాలని ఆనందరావు మాదిగ పిలుపునిచ్చినారు సమ సమాజ నిర్మాణ స్థాపనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి శ్రేణులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సెప్టెంబర్ 9వ తేదీన వరంగల్ జిల్లా కేంద్రంలో జాతీయస్థాయిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షులు అధికార ప్రతినిధుల మహాసభ జరుగుతున్న సందర్భంగా ఆ సభలో వేలాదిమందిగా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చినారు ఈ గ్రామ సభలో గ్రామ పెద్దలు మామిడిపల్లి భాస్కర్ మాదిగ మామిడిపల్లి మహేష్ మాదిగ పోతేపాక రాజ్ కుమార్ మాదిగ పాల్గొన్నారు మండల ఎంఆర్పిఎస్ కమిటీ సభ్యునిగా మంద కుమార్ మాదిగను మండల కమిటీ ఎంఎస్పి బాధ్యులుగా మాట్ల ప్రణీత్ మాదిగను గంగారపు అనిల్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం శనిగరం గ్రామ కమిటీ నిర్మాణం జరిగినది గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా మామిడిపల్లి కార్తీక్ మాదిగ అధికార ప్రతినిధిగా మందసారంగం మాదిగ ఉపాధ్యక్షులుగా మామిడిపల్లి చింటూ మాదిగ ప్రధాన కార్యదర్శిగా మాట్ల వెంకటేష్ మాదిగ సహాయ కార్యదర్శిగా మామిడిపల్లి అన్వేష్ మాదిగ ప్రచార కార్యదర్శిగా బండ విక్కి మామిడిపల్లి వేణు గోలెపాక భాను ప్రసాద్ లను కమిటీ సభ్యులుగా గాలి గాల చందు మామిడిపల్లి జయకాంత్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ గ్రామ సభలో మాదిగ పెద్దలు మాదిగ యువకులు మాదిగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఫోర్జరీ కేసులో రియల్ ఎస్టేట్ వ్యాపారి అరెస్ట్

**●నకిలీ పత్రాలు, సంతకాలు, స్టాంపులతో 600 గజాల స్థలం రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలు**

**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్)**
నకిలీ పత్రాలు, ఫోర్జరీ సంతకాలు సృష్టించి ఆస్తి రిజిస్ట్రేషన్కు పాల్పడిన కేసులో రియల్ ఎస్టేట్ వ్యాపారిని సూరారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నం.365/2026లో దీబీూ సెక్షన్లు 318(4), 336(3), 338, 340, 340(2), 61(2), 111(2) తదితర సెక్షన్ల కింద కేసు నమోదైంది.ఈ కేసులో కన్నెగంటి శ్రీనివాసరావు (57), రియల్ ఎస్టేట్ వ్యాపారి, వివేకానందనగర్, కూకట్పల్లిను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్కు తరలించారు.

**600 గజాల స్థలంపై నకిలీ పత్రాలు**
ఫిర్యాదుదారు బేతి శ్రీనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బౌరంపేట్లోని సతీష్ సొసైటీలో ఉన్న ప్లాట్ నంబర్లు 103, 106కు సంబంధించిన సుమారు 600 గజాల ఆస్తిపై నకిలీ పత్రాలు సృష్టించి, వాటిని అసలైనవిగా చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.దర్యాప్తులో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి వాలిడేషన్ పొందినట్లు చూపించే నకిలీ పత్రాలు, స్టాంపులు, సంతకాలు తయారు చేయించినట్లు పోలీసులు గుర్తించారు. తనకు పరిచయం ఉన్న వసుంధర అనే



మహిళ పేరుతో సంబంధిత ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.అలాగే అసలు ఆస్తి యజమానులైన బాలకృష్ణమూర్తి, మహాలక్ష్మిలకు సంబంధించిన సంతకాలను కూడా ఫోర్జరీ చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారణ అయినట్లు పోలీసులు వెల్లడించారు.

**గతంలోనూ ఫోర్జరీ కేసులు**
శ్రీనివాసరావుపై గతంలోనూ నకిలీ పత్రాలు, ఫోర్జరీకి సంబంధించిన కేసులు నమోదైనట్లు దర్యాప్తులో గుర్తించారు.జతీ.చీశీ.580/2023: ఖూజ 416, 420, 468, 471, 447 సెక్షన్ల కింద దుండిగల్ పోలీస్ స్టేషన్లో ¹¿dŸT.Cr.No.1180/2025: BNS 318(4), 338, 336(3), 340(2) సెక్షన్ల కింద నార్సింగి పోలీస్ స్టేషన్లో ¹¿dŸT.Cr.No.34/2026: BNS 318(4), 319, 335, 336, 337, 338, 339 r/w 61, 62 సెక్షన్ల కింద చేవెళ్ల పోలీస్ స్టేషన్లో కేసు.పై కేసుల్లోనూ నిందితుడు అరెస్ట్ అయి జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. నకిలీ పత్రాల తయారీ, ఫోర్జరీకి సంబంధించి పునరావృతంగా నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఆర్గనైజ్డ్ క్రైమ్కు సంబంధించిన దీబీూ సెక్షన్ 111 కింద కూడా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
నకిలీ పత్రాలు, ఫోర్జరీ సంతకాలు, నకిలీ స్టాంపులు తయారు చేయడం లేదా వాటిని ఉపయోగించి ఆస్తుల రిజిస్ట్రేషన్లు చేయడం వంటి నేరాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సూరారం పోలీసులు హెచ్చరించారు. ఆస్తుల కొనుగోలు, విక్రయాలు, రిజిస్ట్రేషన్ సమయంలో సంబంధిత పత్రాలను పూర్తిగా పరిశీలించి, వాటి చట్టబద్ధతను నిర్ధారించుకున్న తర్వాతే లావాదేవీలు నిర్వహించాలని ప్రజలకు సూచించారు.

# ప్రజల అవసరాలను తీర్చడమే తమ ప్రథమ లక్ష్యం

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**
**కుత్బుల్లాపూర్,ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్) :**
ప్రజల అవసరాలను తీర్చడమే తమ ప్రథమ లక్ష్యమని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. శనివారం గాజులరామారం డివిజన్ పెద్దమ్మ నగర్ లో దాదాపు 1.12 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధే ప్రాధాన్యతగా పనిచేస్తున్నామని అన్నారు.గత 12 ఏళ్ల కాలంలో పెద్దమ్మ నగర్ బస్తీలో త్రాగునీటి సౌకర్యం, భూగర్భ డ్రైనేజీ సదుపాయంతో పాటు అనేక సమస్యలను పరిష్కరించి నేడు సీసీ రోడ్డు పనులను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పెద్దమ్మ నగర్ బస్తి అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఉంటాయ న్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, పెద్దమ్మ నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండుగుల నవీన్, ఉపాధ్యక్షులు దస్తగిరి ఖాన్, మనోహర్, ప్రధాన కార్యదర్శి రమేష్, సంయుక్త కార్యదర్శి జి ఎస్. శ్రీనివాస్, కోశాధికారి ఎండి. ఆరిఫ్, కె.రాము, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎస్. గోపాల్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్,



తెలంగాణ సాయి, సాయిబాబా, నాగే, సుంకరి చందు, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, , బోయిని మహేష్, చిన్న చౌదరి, బా బీ చౌదరి, ప్రసాద్, శ్రావణ్, అరుణ్, రాములు గౌడ్, శివా నాయక్, యాదవ్, ఆసిఫ్, హమీద్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నకిలీ నంబర్ ప్లేట్లపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

## ●ఆరు క్రిమినల్ కేసులు నమోదు..

## పలు వాహనాలు స్వాధీనం

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్)**
నకిలీ, ట్యాంపరింగ్ చేసిన నంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. వాహనాల అసలు గుర్తింపును దాచడం, ట్రాఫిక్ చలానాల నుంచి తప్పించుకోవడం, ఇతర నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడేందుకు నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లను వినియోగిస్తున్న వారిపై కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రత్యేక తనిఖీల్లో భాగంగా గత వారంలో నకిలీ నంబర్ ప్లేట్ల వినియోగానికి సంబంధించి ఆరు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పలు వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులు మైలార్‌దేవ్‌పల్లి, సుల్తాన్ బజార్, షాలీబండ, బండ్లగూడ, గుడిమల్కాపూర్, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదయ్యాయి.



**HSRP నంబర్ ప్లేట్లే తప్పనిసరి**
ప్రభుత్వం ఆమోదించిన హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు (HSRP) మాత్రమే వాహనాలకు చట్టబద్ధంగా అనుమతి ంచబడతాయని పోలీసులు స్పష్టం చేశారు. నంబర్ ప్లేట్లలో సొంతంగా మార్పులు చేయడం, అంకెలను కనిపిం చకుండా చేయడం, నంబర్ల స్థానంలో స్టిక్కర్లు లేదా ఇతర తాత్కాలిక గుర్తులను ఉపయోగించడం చట్టవిరుద్ధమని తెలిపారు.

**నకిలీ నంబర్ ప్లేట్లపై జీరో టాలరెన్స్**
నకిలీ లేదా ట్యాంపరింగ్ చేసిన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ల విషయంలో జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ఇలాంటి నంబర్ ప్లేట్లను ఉపయోగించే వాహనదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రజా భద్రత, చట్టబద్ధమైన రోడ్డు వినియోగం, నేరాల నియంత్రణలో భాగంగా నగరవ్యాప్తంగా నంబర్ ప్లేట్ల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా నంబర్ ప్లేట్ నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ విభాగం సూచించింది.

# టీఎంయూఎస్ నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షులుగా ఉయ్యాల ప్రశాంత్ గౌడ్

**చిట్యాల ఆగస్టు 29**

తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం (టి ఎం యు ఎస్) నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షులుగా చిట్యాల మండలం ఎలికట్టే గ్రామానికి చెందిన ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ ని నియమించినట్లు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ ఉద్యమంలో విద్యార్థులు, యువత పోషించిన పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ విద్యార్థి, యువజన ఉద్యమంలో ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ చురుకైన పాత్ర పోషించారని, ఉద్యమ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం టీఎంయూఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యమకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన గౌరవం, గుర్తింపు, సంక్షేమ పథకాలు అందేలా సంఘం తరఫున నిరంతరం పోరాటం చేస్తామని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఉద్యమకారులను సంఘటితం చేసి, వారి సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ పనిచేయాలని కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఆకాంక్షించారు.

# నూతన ఎస్సై ని సన్మానించిన : ఇంజ మహేష్ మాదిగ




**రాజాపేట ఆగస్టు 29**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల బదిలీపై వచ్చిన నూతన ఎస్సై ఎండి తక్యుద్దీన్ గారిని.. ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు.. ఇంజ మహేష్ మాదిగ శాలువాతో ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేదల బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వ్యక్తిపై పీడీ యాక్ట్

## ●వరుస కేసుల నేపథ్యంలో

## భవానీనగర్ పోలీసుల కఠిన చర్యలు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వం పేదలకు సబ్సిడీపై అందించే ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని అక్రమంగా సేకరించి, పెద్ద మొత్తంలో నిల్వ చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వ్యక్తిపై పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేశారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు భవానీనగర్ పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహమ్మద్ రఫీక్ (24) సీసీటీవీ సాంకేతిక నిపుణుడిగా పనిచేస్తున్నాడు. తక్కువ ధరకు పేదలకు ప్రభుత్వం అందించే బియ్యాన్ని వివిధ మార్గాల్లో సేకరించి, పెద్ద మొత్తంలో నిల్వ చేసేవాడని పోలీసులు తెలిపారు. అనంతరం ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తూ లాభాలు ఆర్జిస్తున్నట్లు గుర్తించారు. రఫీక్ అక్రమ కార్యకలాపాల వల్ల పౌర సరఫరాల సంస్థతో పాటు ప్రభుత్వానికి భారీగా ఆర్థిక నష్టం వాటిల్లడంతోపాటు, ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకత దెబ్బతింటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

**ఇప్పటికే మూడు కేసులు రఫీక్‌పై ఇప్పటికే మూడు కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు.**
భవానీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేర సంఖ్య 82/2026, మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేర సంఖ్య 92/2026, మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేర సంఖ్య 210/2025 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో భారతీయ న్యాయ సంహిత, అత్యవసర సరుకుల చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.




**పీడీ యాక్ట్ కింద డిటైన్**
పేదలకు అందాల్సిన సబ్సిడీ బియ్యాన్ని అక్రమంగా సేకరించడం, నిల్వ చేయడం, ఇతర ప్రాంతాలకు తరలించడం వంటి కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు నిందితుడిపై బ్లాక్ మార్కెటింగ్ నివారణ, అత్యవసర సరుకుల సరఫరా నిర్వహణ చట్టం--1980 కింద పీడీ చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఎస్‌బీ(ఐ) నంబర్ 494/సీఐయూ-4/పీడీ/హెచ్‌వైడీ/2026, తేదీ 13-08-2026 ద్వారా పీడీ ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆగస్టు 29న భవానీనగర్ పోలీసులు మహమ్మద్ రఫీక్‌ను అదుపులోకి తీసుకుని పీడీ యాక్ట్ కింద నిర్బంధించారు. అనంతరం తదుపరి చర్యల నిమిత్తం చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి తరలించినట్లు భవానీనగర్ పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు. పేదలకు అందాల్సిన ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా తరలించి బ్లాక్ మార్కెట్‌కు విక్రయించే వారిపై ఇకపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# "మంచి ఆలోచనలు -- మంచి సమాజానికి పునాది

**అలియాబాద్ ఆగస్టు 29** మన జీవితంలో ప్రతి రోజు ప్రత్యేకమైనదే. అయితే కొన్ని రోజులు మన ఆలోచనలను, లక్ష్యాలను, బాధ్యతలను గుర్తు చేస్తాయి. 30 ఆగస్టు 2026 కూడా అలాంటి ఒక ప్రత్యేకమైన రోజు. ఈ రోజును కేవలం క్యాలెండర్‌లోని మరో తేదీగా కాకుండా, వ్యక్తిగత అభివృద్ధి మరియు సామాజిక సేవకు అంకితమైన రోజుగా భావించవచ్చు. ప్రస్తుత కాలంలో సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, మనిషి విలువలు, మానవత్వం, పరస్పర సహకారం సమాజ అభివృద్ధికి ప్రధాన ఆధారాలు. యువత క్రీడలు, విద్య, ఉపాధి, సామాజిక సేవ వంటి రంగాల్లో ముందుకు సాగితే దేశ అభివృద్ధికి బాటలు పడతాయి. ప్రతి వ్యక్తి తన కుటుంబం, గ్రామం, సమాజం కోసం చిన్నచిన్న సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పెద్ద మార్పుకు కారణం కావచ్చు. పర్యావరణ పరిరక్షణ, విద్య ప్రోత్సాహం, ఆరోగ్య అవగాహన, క్రీడల అభివృద్ధి వంటి అంశాల్లో భాగస్వామ్యం కావడం నేటి అవసరం. ఈ ప్రత్యేక రోజున మనం ఒక మంచి సంకల్పం తీసుకుందాం. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుందాం. సమాజ హితం కోసం మన వంతు బాధ్యతను నిర్వర్తిద్దాం. యువతలో సానుకూల ఆలోచనలు పెంపొందించి, అభివృద్ధి దిశగా ముందుకు నడిపిద్దాం.




"ఒక మంచి ఆలోచన జీవితాన్ని మార్చగలదు... ఒక మంచి పని సమాజాన్ని మార్చగలదు."

# నీట్--పీజీ పరీక్ష నేపథ్యంలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

## ●ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12.30

## వరకు పలు ప్రాంతాల్లో రద్దీకి అవకాశం

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 29 (పీపుల్స్ న్యూస్)**
హైదరాబాద్ నగరంలోని పలు పరీక్షా కేంద్రాల్లో ఆదివారం ఆగస్టు 30న నీట్--పీజీ పరీక్ష--2026 నిర్వహించనున్న నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్వల్ప నుంచి మోస్తరు ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగనుంది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు, వారితో వచ్చే వాహనదారులు ముందుగానే తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

**నాలుగు ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు**
బండ్లగూడలోని ఐఓఎన్ డిజిటల్ జోన్, సికింద్రాబాద్ ప్యారడైజ్ పరిధిలోని ఇన్నోవిజన్ టెక్నాలజీస్, అబిడ్స్‌లోని మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, షేక్‌పేట్‌లోని జి. నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ పరీక్షా కేంద్రాలుగా ఉన్నాయి. ఈ ప్రాంతాలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో చేరుకునే అవకాశం ఉండటంతో ఆయా మార్గాల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

**ఈ జంక్షన్ల వద్ద రద్దీకి అవకాశం**
ఆగస్టు 30న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్యారడైజ్ సర్కిల్, కింగ్ కోఠి, తాజ్‌మహల్ జంక్షన్--అబిడ్స్, బండ్లగూడ జంక్షన్, సవేరా హోటల్ యూ టర్న్, లక్ష్మీనగర్, దుర్గానగర్ జంక్షన్, కేఎఫ్‌సీ జంక్షన్, రేతిబౌలి, నానల్‌నగర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉందని ట్రాఫిక్ విభాగం వెల్లడించింది.

**షేక్‌పేట్ పరీక్షా కేంద్రానికి వెళ్లే విద్యార్థులకు ప్రత్యామ్నాయ మార్గాలు**
ఇదే సమయంలో పీపుల్స్ ప్లాజా నుంచి గచ్చిబౌలిలోని జీఎంసీ బాలాజీ స్టేడియం వరకు ఉదయం 4.30 నుంచి 9 గంటల వరకు హైదరాబాద్ రన్నర్స్ మారథాన్ రన్--2026 నిర్వహించనున్న నేపథ్యంలో షేక్‌పేట్ పరీక్షా కేంద్రానికి వెళ్లే విద్యార్థులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. బోరబండ, కళ్యాణ్‌నగర్, మధురానగర్, యూసుఫ్‌గూడ, శ్రీనగర్ కాలనీ వైపు నుంచి వచ్చే విద్యార్థులు వెంకటగిరి, జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10 మీదుగా వెళ్లి, ఆల్మాజర్ భవనం వద్ద రోడ్ నంబర్ 36లోకి చేరుకోవాలి. అక్కడ చట్నీస్ వద్ద యూ టర్న్ తీసుకుని, క్రీమ్‌స్టోన్ వద్ద ఎడమవైపు తిరిగి హార్ట్‌కప్ జంక్షన్, రోడ్ నంబర్ 51, పక్షి సర్కిల్, న్యాయవిహార్, ఫిల్మ్‌నగర్ రోడ్ నంబర్ 82 మీదుగా షేక్‌పేట్ చేరుకోవాలని సూచించారు. కేబుల్ బ్రిడ్జి మీదుగా సైబరాబాద్ వైపు నుంచి వచ్చే విద్యార్థులు ఫ్లైఓవర్‌కు ముందు ఉన్న ర్యాంప్ ద్వారా వెళ్లి రోడ్ నంబర్ 45, మెగ్నోలియా బేకరీ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి రోడ్ నంబర్ 51, జూబ్లీహిల్స్, పక్షి సర్కిల్, న్యాయవిహార్, ఫిల్మ్‌నగర్ రోడ్ నంబర్ 82 మీదుగా షేక్‌పేట్ చేరుకోవాలని పోలీసులు సూచించారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14, 10, 12 నుంచి వచ్చే విద్యార్థులు అగ్రసేన్ ఐలాండ్, భారతీయ విద్యాభవన్ వైపు ఉన్న వన్‌వే మార్గాన్ని వినియోగించి ఫిల్మ్‌నగర్ రోడ్ నంబర్ 82 మీదుగా షేక్‌పేట్ చేరుకోవాలని తెలిపారు.

**ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలి**
ఆగస్టు 30న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పైన పేర్కొన్న జంక్షన్లు, మార్గాలను వీలైనంత వరకు నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులు నగరవాసులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా ప్రయాణానికి సంబంధించిన సహాయం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్ 9010203626కు సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలు, విద్యార్థులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, విధుల్లో ఉన్న సిబ్బంది సూచనలను పాటించాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) డి. జోయల్ డేవిస్, ఐపీఎస్ కోరారు.

# మృతుడి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ అండగా బియ్యం పంపిణీ

**రాజాపేట ఆగస్టు 29**



రాజాపేట మండలం సోమారం గ్రామానికి చెందిన జంగా కార్తీక్ ఇటీవల మృతి చెందగా శనివారం కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేసారు..లిఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ పేద, నిరుపేదలకు ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొలుసుల అనూష యాకుబ్, గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మకంటి జంపయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ జంగ లక్ష్మీ యాదగిరి, వార్డు సభ్యులు బొమ్మకంటి సిద్దిరాజు, జంగా యాదగిరి, చిన్నం సంపత్ కుమార్, గిరిరాజు ఆంజనేయులు, గొర్ల రాజు, పిల్లుట్ల వెంకటేష్, జంగా భానుచందర్, జంగా బాలయ్య, జంగా యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మీ భర్తదే పెత్తనమా - ఇలా చేయాలంటున్న నిపుణులు!



భార్యాభర్తల్లో ఇద్దరూ సమానమే. కానీ, కొంతమంది భర్తలు తమ భార్యలపై అన్ని విషయాల్లోనూ ఆధిపత్యం ప్రదర్శిస్తుంటారు. ఇలాంటి వారిని-చాశ్రీజూష్టుఖ ఎబంఎఘిఅస అని అంటారు. అయితే, ఇలాంటి వాళ్లతో గొడవకు దిగకుండా, అదే సమయంలో ఆత్మ గౌరవాన్ని కోల్పోకుండా సమస్యను పరిష్కరించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!నచ్చజెప్పండి : దంపతుల మధ్య ఏ గొడవ ఉన్నా కలిసి కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారమవుతుందట. ఆధిపత్యం ప్రదర్శించే భర్త విషయంలోనూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. అయితే, ఎదుటి వ్యక్తి కోపంలో ఉన్నప్పుడు ఏం చెప్పినా వారికి అర్థం కాదని చెబుతున్నారు. అందుకే, తను కాస్త ప్రశాంతంగా ఒకచోట కూర్చున్నప్పుడు వెళ్లి.. తన ప్రవర్తన వల్ల మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో విడమరిచి చెప్పాలని సూచిస్తున్నారు. మీ ఇద్దరి మధ్య జరిగే గొడవల వల్ల ఇటు మీరు, అటు పిల్లలు ఎంతలా సతమతమవుతున్నారో వాళ్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. అలాగే, వారు అలా ప్రవర్తించడానికి గల కారణాలేంటో కూడా ప్రేమ పూర్వకంగానే అడిగి తెలుసుకోవాలని చెబుతున్నారు. ఇలా ఇద్దరి మధ్య జరిగే సానుకూల చర్చ నెమ్మదిగానైనా మీ భాగస్వామిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉందంటున్నారు.రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే – ముఖం అందంగా మెరిసిపోతుందట!

ఆధారపడద్దు : ఆర్థిక స్వేచ్ఛ ఉన్న మహిళల కంటే.. వ్యక్తిగతంగా, ఆర్థికంగా తమపై ఆధారపడే భార్యల విషయంలోనే చాలా మంది భర్తలు ఆధిపత్యం ప్రదర్శించాలని చూస్తుంటారు. ఈ క్రమంలో తమ భార్యలను తక్కువ చేసి మాట్లాడటం, చూడటం లాంటివి చేస్తుంటారు. వాళ్ల అభిప్రాయాలను, నిర్ణయాలను ఏ మాత్రం లెక్క చేయారు. ఇలాంటి భర్తలతో వేగలేక, తాము పడుతోన్న బాధను ఎవరితో చెప్పుకోలేక లోలోపలే కుమిలిపోతుంటారు చాలా మంది. ఇలాంటప్పుడు.. మీలో ప్రతిభ ఉంటే, మిమ్మల్ని మీరు నిరూపించుకోగలరన్న నమ్మకం ఉంటే ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని నిపుణులు సూచిస్తున్నారు. మీ చదువు, ట్యాలెంట్?కి తగ్గ ఉద్యోగం వెతుక్కునే ప్రయత్నం చేయమంటున్నారు. ఇందుకు మీ భర్త అడ్డుపడినట్లయితే.. ఇద్దరి సంపాదన ఉంటే అది కుటుంబానికే మంచిదని సానుకూలంగా మాట్లాడే ప్రయత్నం చేయాలని సలహా ఇస్తున్నారు. ఇలా మీ కాళ్ల మీద మీరు నిలబడగలిగితే ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం రెట్టింపవుతాయని పేర్కొంటున్నారు. ఇది పరోక్షంగా అనుబంధానికి మేలు చేస్తుందని తెలియజేస్తున్నారు.

ఆఖరి ప్రయత్నంగా : ఎదుటివారు తమను తక్కువ చేసి చూస్తున్నారంటే.. కోపం కట్టలు తెంచుకోవడం సహజం. అలాగని, ఎంత ప్రయత్నించినా వాళ్లు మారట్లేదని.. మీరూ వాళ్లలాగే గట్టిగా అరవడం, గొడవకు దిగడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఇలా చేస్తే సమస్య పరిష్కారమవకపోగా.. మరింత జఠిలమవుతుందని చెబుతున్నారు. కాబట్టి, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోతే.. ఆఖరి ప్రయత్నంగా ఇద్దరూ కలిసి మానసిక నిపుణుల దగ్గరికి కౌన్సెలింగ్?కి వెళ్లాలని సూచిస్తున్నారు. తద్వారా, మీ భర్త ప్రవర్తనకు గల కారణాలేంటో తెలుసుకొని, వాళ్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వడం, ఇద్దరితో మరోసారి మాట్లాడడం వంటివి చేస్తారట. దీనివల్ల కొంత వరకు ఫలితం ఉండచ్చని చెబుతున్నారు.

# తిరుమల శ్రీవారి గర్భగుడిలో ఉన్న 5 విగ్రహాలు ఏంటో తెలుసా పంచబేరాల విశిష్టత ఇదే!



కలియుగ ప్రత్యక్షదైవం శ్రీనివాసుడు వెలసిన తిరుమల భూలోక వైకుంఠంగా విరాజిల్లుతోంది. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువే ఏడుకొండల వానిగా పూజలందుకుంటున్న ఆనందనిలయంలో పూజలందుకునే 5 విగ్రహాలలో దేనిని దర్శించినా మూలమూర్తిని దర్శించినట్లే అని వేంకటాచల మహత్యంలో వివరించి ఉంది.పంచబేరాలుశ్రీవారి గర్భగుడిలో మూల విగ్రహంతో పాటుగా కౌతుక బేరం, ఉత్సవబేరం, స్నపన బేరం, బలిబేరం అనే విగ్రహాలు పూజలందుకొంటాయి. అంటే మొత్తంగా ఐదు విగ్రహాలుంటాయి. అవి వరుసగా ధ్రువబేరం, కౌతుక బేరం, స్నపన బేరం, ఉత్సవబేరం, బలిబేరం. వైఖానస ఆగమం ప్రకారం పూజలుచేసే ఐదు విగ్రహాలు శ్రీ వైష్ణవ వైఖానస ఆగమం ప్రకారం సందర్భోచితంగా పూజలందుకొంటాయి. దక్షిణ భారతదేశంలోని అనేక వైష్ణవాలయాలు ఇదే వైఖానస లేదా పాంచరాత్ర ఆగమ సంప్రదాయాలను అనుసరిస్తాయి. అయితే తిరుమల క్షేత్రం వైఖానస ఆగమాన్ని ప్రధానంగా పాటిస్తుంది. ఇప్పుడు ఏ మూర్తిని ఎందుకు ప్రార్థిస్తారో చూద్దాం.ధ్రువబేరం(గ్రామ శ్రేయస్సు కొరకు ధ్రువబేరానికి పూజలు నిర్వహిస్తారు. ధ్రువబేరమంటే మరేమి కాదు మూలవిగ్రహమే. దీన్నే స్థిరమైన, చలించని విగ్రహంగా భావిస్తారు కనుకనే "ధ్రువ" అనే పేరు వచ్చింది. వైఖానసనాగమం ప్రకారము గర్భగుడిలోని దేవుడు రెండు రకాలు. ఒకటి కంటికి కనిపించే బేరము, అంటే సాకార రూపమన్నమాట. రెండోది కంటికి కనబడని దేవుడు. ఈ దేవుడినే నిరాకారరూపుడని అంటారు. కనుక తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరుని స్వరూపం సాకారమన్నమాట.కౌతుక బేరంసాధారణంగా మూలబేరాన్ని శిల, మట్టి, దారువు అంటే చెక్కలతో నిర్మించాలి. వీటికే నిత్యపూజలు వైఖానస లేదా పాంచరాత్ర ఆగమాల ప్రకారం పూజలు జరపాలి. ధ్రువబేరానికి అభిషేకముండదు, ఎందుకంటే మూల విగ్రహం అత్యంత పవిత్రమైనదిగా, స్పర్శకు అతీతమైనదిగా భావించబడుతుంది. పాలు నేయి తేనె పెరుగు వంటి వాటితో తిరుమంజన సేవ, అభిషేకాలు కౌతుకబేరానికే చేస్తారు. కౌతుకబేరమంటే దినసరిపూజకు ఏర్పాటుచేసిన బంగారు, వెండి లేదా పంచలోహాలతో చేసిన విగ్రహం. మూలవిగ్రహంలో వుండే శక్తిని కౌతుకబేరములోకి ఆవాహన చేసి పూజలు నిర్వహించి, సాయంత్రం పూజ ద్వారా తిరిగి ఆ శక్తిని మూలవిగ్రహంలోనికి ప్రవేశపెడతారు. ఉద్వాసనమంటారు.ఉత్సవబేరంమూడోదైన విగ్రహం ఉత్సవ విగ్రహం. పుర ఊరేగింపునకు ధ్రువబేరాన్ని తీసుకువెళ్ళటానికి వీలుకాదు కనుక ఉత్సవబేరాన్ని ఊరేగిస్తారు. తిరుమలలో పిలుస్తారు. (బ్రహ్మోత్సవాలు) వంటి పర్వదినాలలో వాహనసేవలకు ఈ మూర్తినే ఊరేగిస్తారు.స్నపన బేరంస్నపనబేరాన్ని తీసుకువెళ్లి చక్రవారి స్నానం చేయిస్తారు. సాధారణంగా తిరుమంజన సేవలన్నీ ఈ స్నపనబేరానికే జరుగుతాయి.బలిబేరంప్రతి దేవాలయంలో ప్రధాన మూర్తితో పాటు పరివార దేవతలుంటారు. వీరిని ఉపదేవాలయాలలో ఉంచి పూజిస్తారు. గరుడ, నంది, వినాయక, శ్రీదేవి భూదేవి, భైరవ, పరశురామ, బలరామ, యక్షగంధర్వ దేవతలు ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చును. చివరిది ఐదవదైన బలిబేరాన్ని పరివార దేవతలకు బలి ఇవ్వటానికి ముందు అర్చిస్తారు. బలి ఇవ్వడమంటే జంతువధ చేయడం కాదు. మూల విగ్రహానికి నివేదన చేసిన అనంతరం ఆ దేవతలకు బలి అన్నమును సమర్పిస్తారు. కొన్ని ఆగమవిధానాలలో మూలవిగ్రహానికి అభిషేకము కూడా చేస్తారు. అలాగే తిరుమల శ్రీవారి మూలమూర్తికి కూడా ప్రతి శుక్రవారం అభిషేకం జరుగుతుంది. నిరాకార రూపుడైన భగవంతునికి ఆకారపూజా విధులేమి వుండవు, భక్తిప్రపత్తులే ఇక్కడ ప్రధానం.ఈ పంచబేరాల విధానం కేవలం తిరుమలకే పరిమితం కాక, వైఖానస ఆగమాన్ని అనుసరించే అనేక దక్షిణ భారత వైష్ణవాలయాలలో కూడా విస్తృతంగా అమలులో ఉందని ఆగమశాస్త్ర పండితులు పేర్కొంటారు. తిరుమల దర్శనానికి వెళ్లినప్పుడు మూలమూర్తితో పాటు ఇతర మూర్తులను కూడా దర్శించుకోవడం వలన అభీష్టసిద్ధి కలుగుతుందని స్కందపురాణంలో వివరించి ఉంది. ఏడుకొండలవాని అనుగ్రహాన్ని పరిపూర్ణంగా అందించే ఈ పంచబేరాల దర్శనంతో జన్మ సాఫల్యం సిద్ధిస్తుందని వేంకటాచల మహత్యంలో వివరించి ఉంది. కలియుగ వెంకటనాథుని ఈ పంచబేరాల గురించి చదివినా, విన్నా సకల సంపదలు సిద్ధిస్తాయి.ఏడుకొండలవాడా! వెంకటరమణా! గోవిందా! గోవిందా!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# భారత కార్ మార్కెట్లో సరికొత్త చరిత్ర- 4.7 లక్షల విక్రయాలు

భారత ఆటోమొబైల్ రంగానికి జులై నెల బాగా కలిసొచ్చింది. దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్ జులై 2026లో రికార్డు స్థాయి అమ్మకాలతో దూసుకెళ్లింది. ఈ ఒక్క నెలలోనే ఏకంగా 4.7 లక్షల యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలోని 3.5 లక్షల యూనిట్ల అమ్మకాలతో పోలిస్తే.. ఇది సుమారు 34 శాతం వార్షిక వృద్ధిని (ఔ) సూచిస్తోంది. ముఖ్యంగా ఎస్‌యూవీ (ళుఖ) మోడళ్లకు ఉన్న ఆదరణ, ఎలక్ట్రిక్ వాహనాల (జుఖ) డిమాండ్ వేగంగా పెరగడం ఈ భారీ వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

దేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఈ నెలలో సరికొత్త చరిత్ర సృష్టించింది. జులై నెలలో మారుతి సుజుకి ఏకంగా 2 లక్షలకు పైగా కార్లను విక్రయించి, కంపెనీ చరిత్రలోనే అత్యధిక నెలవారీ దేశీయ అమ్మకాలను నమోదు చేసింది.మారుతి సుజుకి ఇండియా మార్కెటింగ్ & సేల్స్ విభాగం సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపిన వివరాల ప్రకారం, గతేడాది జులైలో 1,80,526 యూనిట్లు అమ్ముడవగా, ఈ నెలలో కంపెనీ మొత్తం 2,41,421 యూనిట్లను విక్రయించింది. దీనిబట్టి మారుతి సుజుకి ఏకంగా 33 శాతం వార్షిక వృద్ధిని సాధించి మార్కెట్లో తన నంబర్ వన్ స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది.మారుతి సుజుకితో పాటు దేశంలోని ఇతర ప్రముఖ




ఆటోమొబైల్ దిగ్గజాలు కూడా జులై 2026లో రికార్డు స్థాయి విక్రయాలతో సరికొత్త రికార్డులు సృష్టించాయి. హ్యుందాయ్, టాటా మోటార్స్, కియా, నిస్సాన్ కంపెనీల అమ్మకాల వివరాలు ఇలా ఉన్నాయి:హ్యుందాయ్ ఇండియా సంస్థ భారత్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ ఒక్క నెలలోనూ సాధించని విధంగా.. ఈ జులైలో అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసింది. మొత్తం 75,360 కంటే ఎక్కువ యూనిట్లను విక్రయించి, గతేడాదితో పోలిస్తే 25.4 శాతం వృద్ధిని సాధించింది.దేశీయ అమ్మకాలు: 23.3 శాతం పెరిగి 54,210 యూనిట్లకు చేరాయి. (హ్యుందాయ్ చరిత్రలోనే ఇది బెస్ట్ జులై సేల్స్). ఎగుమతులు: 31.4 శాతం పెరిగి 21,150 యూనిట్లకు చేరాయి. (గడిచిన 100 నెలల్లో ఇవే అత్యధిక ఎగుమతులు).

టాటా మోటార్స్: 59 శాతం భారీ వృద్ధిటాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ (పీవీల) జులైలో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో కలిపి మొత్తం 63,760 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. గతేడాది ఇదే నెలలో నమోదైన 40,175 యూనిట్లతో పోలిస్తే ఇది 59 శాతం వృద్ధిని సూచిస్తుంది. టాటా మోటార్స్ దేశీయ ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 58 శాతం పెరిగి 62,611 యూనిట్లుగా నమోదయ్యాయి.

కియా ఇండియా: బెస్ట్ జులై హోల్‌సేల్ పెర్ఫార్మెన్స్‌కియా ఇండియా కూడా జులై నెలలో తన అత్యుత్తమ హోల్‌సేల్ (డీలర్లకు సరఫరా) పనితీరును నమోదు చేసింది. కంపెనీ సరఫరా చేసిన వాహనాల సంఖ్య ఏడాది ప్రాతిపదికన 27.4 శాతం పెరిగి 28,200 యూనిట్లకు చేరింది. అదే సమయంలో, జనవరి–జులై కాలంలో మొత్తం సరఫరా 1,91,949 యూనిట్లుగా నమోదైంది. ఇది గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 16.8 శాతం ఎక్కువ.నిస్సాన్ మోటార్ ఇండియా: దేశీయ మార్కెట్లో 218 శాతం జంప్‌నిస్సాన్ ఇండియా కూడా జులైలో రికార్డు స్థాయి హోల్‌సేల్ అమ్మకాలను సాధించింది. కంపెనీ మొత్తం 9,339 యూనిట్ల వాహనాలను సరఫరా చేసింది. ముఖ్యంగా దేశీయ హోల్‌సేల్ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 218 శాతం పెరిగి 4,518 యూనిట్లకు చేరగా, ఎగుమతులు 4,821 యూనిట్లుగా నమోదయ్యాయి.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!



నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

**గురువారం పరిహారం!**

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్థిగా సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

**దక్షిణామూర్తి ఆరాధన**

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

**కొబ్బరి చిప్పలో దీపారాధన**

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

**గోపూజ**

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకున్న ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

**దత్త పారాయణ**

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

**గురు క్షేత్రాల దర్శనం**

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురువపురం, శిర్డీ సాయినాధుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

**పిల్లలు మాట వినడం లేదా!**

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరఫున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరఫున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.

విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శుభాలు పొందవచ్చు.

**ఓం శ్రీ గురుభ్యోనమః!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించిన మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ధోనీకి చెన్నై సూపర్ కింగ్స్ బంపరాఫర్!




వాటాల విషయంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో మహేంద్ర సింగ్ ధోనీ విభేదాలు తలెత్తాయని ప్రచారం జరిగింది. సీఎస్‌కేలోని 25 శాతం షేర్లను తనకు అమ్మాలని ధోనీ కోరగా.. ఆ టీమ్ యజమాన్యం నిరాకరించిందని వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకు ఈ వార్తలపై ధోనీ గానీ, సీఎస్‌కే మేనేజ్‌మెంట్ కానీ స్పందించలేదు. దాంతో సీఎస్‌కేకు ధోనీ దూరంగా ఉంటాడనే అభిప్రాయం వ్యక్తమైంది. కానీ ధోనీకి చెన్నై సూపర్ కింగ్స్ బంపరాఫర్ ఇచ్చినట్లు తాజాగా ఓ నివేదిక బయటకు వచ్చింది. సీఎస్‌కే హెడ్ కోచ్‌గా లేదా కన్సల్టెంట్‌గా బాధ్యతలు చేపట్టాలని ధోనీకి ఆఫర్ ఇచ్చినట్లు సదరు రిపోర్ట్ పేర్కొంది. అయితే ఆఫర్‌పై ధోనీ ఇంకా నిర్ణయం తీసుకోలేదని, దాంతో సీఎస్‌కే మేనేజ్‌మెంట్ వేచి చూస్తుందని తెలుస్తోంది. ధోనీ నుంచి నిర్ణయం వెలువడిన తర్వాత వచ్చే సీజన్‌కు సంబంధించిన ప్రణాళికలను, వేలంలో అనుసరించాల్సిన వ్యూహాలను సిద్ధం చేయాలని సీఎస్‌కే నిర్ణయించినట్లు సమాచారం. ఐపీఎల్ 2026 సీజన్‌లోచెన్నై సూపర్ కింగ్స్ తీవ్రంగా నిరాశపర్చింది. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు మాత్రమే సాధించి పాయింట్స్ టేబుల్‌లో 8వ స్థానంలో నిలిచింది. గాయం కారణంగా ధోనీ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఐపీఎల్ చరిత్రలోనే ధోనీ ఒక సీజన్ మొత్తం ఆడకపోవడం ఇదే తొలిసారి.అంతేకాకుండా హెడ్ కోచ్‌గా 19 ఏళ్ల సేవలందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా జట్టును వీడాడు. 2008లో ఆటగాడిగా జట్టులోకి వచ్చిన ఫ్లెమింగ్.. 2009లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతని పర్యవేక్షణలో సీఎస్‌కే ఐదు టైటిళ్లు గెలిచింది. అతను తప్పుకోవడంతో సీఎస్‌కే కొత్త కోచ్‌ను ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సీఎస్‌కే ఆఫర్‌పై ధోనీ తేల్చిన తర్వాతే కొత్త కోచ్ ఎంపిక ప్రక్రియను మొదలు పెట్టాలనుకుంటుంది. ధోనీ ఏ విషయం చెప్పకపోవడం వల్ల సీఎస్‌కే కార్యకలాపాలన్నీ ఆగిపోయినట్లు తెలుస్తోంది. అయితే ఐపీఎల్ 2027 సీజన్‌లో ధోనీ ఆటగాడిగా కొనసాగడనే విషయం స్పష్టంగా అర్థమ వుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ధోనీని సీఎస్‌కే అనామక ప్లేయర్‌గా రూ.4 కోట్లకు తీసుకుంది. 2024 నుంచి 2026 వరకు సీఎస్‌కే వరుసగా ప్లే ఆఫ్స్ చేరలేదు. ఈ క్రమంలోనే ధోనీ పర్యవేక్షణలో జట్టును పునర్నిర్మించాలని సీఎస్‌కే యోచిస్తోంది.

# ఒలింపిక్స్‌తోపాటు తర్వాతి టీ20

# వరల్డ్ కప్ వరకు కెప్టెన్‌గా ఉంటా...

**• స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్**




భారత టీ20 జట్టుకు 2026 వరల్డ్ కప్ ట్రోఫీని అందించిన స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అనూహ్యంగా జట్టుకే దూరం కావడంపై తొలిసారి మనసులో మాట బయట పెట్టాడు. అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉన్నప్పటికీ అతడి స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను సెలెక్టర్లు టీ20 కెప్టెన్‌గా నియమించడం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల నుంచి సూర్యను పూర్తిగా తప్పించారు. ఈ నిర్ణయం తీసుకున్న కొన్ని నెలల తర్వాత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రాతో జరిగిన ఇంటర్వ్యూలో సూర్యకుమార్ తన మనసులోని భావాలను పంచుకున్నాడు. జట్టు జాబితాలో తన పేరు లేకపోవడం చూసినప్పుడు తాను కేవలం నవ్వుకున్నానని చెప్పాడు. రాబోయే ఒలింపిక్స్ తో పాటు తర్వాతి టీ20 వరల్డ్ కప్ వరకు తనే కెప్టెన్‌గా ఉంటానని అనుకున్నట్లు సూర్య వ్యాఖ్యానించాడు. "జట్టు ప్రకటనలో నా పేరు కనిపించనప్పుడు ఒక్కసారిగా నవ్వాను. కెరీర్‌లో ఒత్తిడి వచ్చినప్పుడల్లా నేను రిలాక్స్‌గా ఉంటూ నవ్వుతూనే ముందుకు సాగాను. 2026 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత మరో రెండేళ్ల పాటు జట్టును ముందుకు తీసుకెళ్లగలనని, ఒలింపిక్స్ లో సారథ్యం వహిస్తానని భావించాను. అయితే సెలెక్టర్ల ఆలోచనలు వేరేలా ఉన్నాయి. భవిష్యత్తు కోసం వేరొకరు కెప్టెన్‌గా ఉంటే మంచిదని వారు భావిస్తే ఆ నిర్ణయాన్ని నేను గౌరవిస్తాను. మరొకరి నాయకత్వంలో జట్టు బాగా ఆడితే నాకు ఎలాంటి సమస్యా లేదు" అని సూర్యకుమార్ తెలిపాడు. తన తర్వాత కెప్టెన్ అయిన శ్రేయస్ అయ్యర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని, అతడు గొప్ప లీడర్ అని సూర్య కొనియాడాడు. అయితే సెలెక్టర్ల నిర్ణయం తనను తీవ్రంగా నిరాశపరిచిందని తెలిపాడు. "రెండేళ్ల కాలంలో మేం ఒక్క ద్వైపాక్షిక సిరీస్ కూడా ఓడిపోలేదు. ఆసియా కప్, టీ20 వరల్డ్ కప్ టైటిళ్లు గెలిచాం. అంతా సవ్యంగా సాగుతున్న సమయంలో ఇలాంటి ఆకస్మిక మార్పు ఎందుకు జరిగిందో నాకు అర్థం కాలేదు. గెలవగానే ఇది ఎలా సాధ్యం అనే ప్రశ్న నా మనసులో మెదిలింది. దాదాపు నెలన్నర పాటు ఇంట్లోనే కూర్చుండిపోయాను. బంధువులు, స్నేహితులు వచ్చి ఓదార్చినా వారు వెళ్లిన తర్వాత ఒంటరిగా ఉన్నప్పుడు ఆ బాధ తెలిసేది" అని పేర్కొన్నాడు. జట్టు ఎంపిక ప్రకటనకు రెండు మూడు రోజుల ముందే సెలెక్టర్లు తనకు ఫోన్ చేసి 'ఇక వేరే మార్గంలో ముందుకెళ్లే సమయం వచ్చింది' అని చెప్పినట్లు సూర్యకుమార్ తెలిపాడు. "వారు అలా చెప్పినప్పుడు నేను ఏమాత్రం కోపగించుకోలేదు. జట్టు మంచి కోసం వారు ఒక నిర్ణయం తీసుకున్నారు. దాన్ని హుందాగా స్వీకరించాను. దేశం కోసం ఆడటానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను. మీరు ఎప్పుడు పిలిచినా బరిలోకి దిగేందుకు నా బ్యాట్ సిద్ధంగా ఉంటుంది" అని సూర్యకుమార్ తెలిపాడు.

# బాబర్ ఆజామ్ చెత్త రికార్డ్..

పాకిస్థాన్ టెస్ట్ కెప్టెన్ బాబర్ ఆజామ్ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో సుదీర్ఘ కాలం పాటు సెంచరీ చేయని బ్యాటర్‌గా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. పాకిస్థాన్ బ్యాటింగ్ కింగ్‌గా గుర్తింపు పొందిన బాబర్ ఆజామ్.. సెంచరీల నిరీక్షణలో బౌలర్లతో పోటీపడుతున్నాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో బాబర్ ఆజామ్ దారుణంగా విఫలమైన సంగతి తెలిసిందే. 10 బంతుల్లో 8 పరుగులే చేసి జోష్ టంగ్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 110 పరుగులకే కుప్పకూలింది. బాబర్ ఆజామ్ 2023 నుంచి ఒక్క సెంచరీ చేయలేదు. ఈ మధ్య కాలంలో అతను 36 ఇన్నింగ్స్‌లు ఆడాడు. దాంతో 2023 నుంచి టెస్ట్‌ల్లో సెంచరీ చేయకుండా అత్యధిక ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో బాబర్ ఆజామ్ బౌలర్లతో పోటీపడుతున్నాడు. ఈ జాబితాలో మిచెల్ స్టార్క్(50), పాట్ కమిన్స్(47), మహమ్మద్ సిరాజ్(44), నాథన్ లయన్(41) వంటి ప్రముఖ బౌలర్లు బాబర్ ఆజామ్ కంటే ముందున్నారు. ప్రభాత్ జయసూర్య, తైజూల్ ఇస్లామ్‌తో కలిసి బాబర్ ఆజామ్ ఈ జాబితాలో ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. స్పెషలిస్ట్ బ్యాటర్ అయిన బాబర్ ఆజామ్.. బౌలర్లతో పోటీపడటంపై అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. పాకిస్థాన్ బ్యాటింగ్ కింగ్ బౌలర్లతో పోటీపడుతున్నాడని ఎగతాళి చేస్తున్నారు. పాకిస్థాన్ ఇన్నింగ్స్ అజాన్ అవైస్(102 బంతుల్లో 7 ఫోర్లతో 46), సౌద్ షకీల్(16) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలీ రాబిన్సన్(4/11) నాలుగు వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్(3/26) మూడు వికెట్లు పడగొట్టాడు. జోష్ టంగ్(2/27) రెండు వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 290 పరుగులకు ఆలౌటైంది. జోర్డాన్ కాక్స్(55), జేమీ స్మిత్(61) హాఫ్ సెంచరీతో రాణించగా.. గస్ అట్కిన్సన్(45), జోష్ టంగ్(30 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో మహమ్మద్ అబ్బాస్(4/73) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ అలీ(3/86) మూడు వికెట్లు పడగొట్టాడు. ఖుర్రమ్ షెహ్‌జాద్, అలీ ఉస్మాన్ తలో వికెట్ తీసారు. 180 పరుగుల భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లకు 81 పరుగులు చేసింది. ప్రస్తుతం ఇంగ్లండ్ 261 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్‌లోనూ పాకిస్థాన్‌కు ఘోర పరాజయం తప్పేలా లేదు.






# సౌతాఫ్రికాపై నమీబియా సంచలన విజయం!

ఓడలు బళ్ళు అవుతాయి, బళ్ళు ఓడలవుతాయి" అంటే ఇదేనేమో. వరల్డ్ బెస్ట్ క్రికెట్ టీమ్‌లో ఒకటైన సౌతాఫ్రికాకు బిగ్ షాక్ తగిలింది. పసికూన నమీబియా చేతిలో ఘోర పరాభావం ఎదురైంది. జింబాబ్వే, నమీబియా, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న ముక్కోణపు టీ20 సిరీస్‌లో సఫారీ టీమ్ శుభారంభం చేయలేకపోయింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించి నమీబియా 18 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. ఈ విజయంతో నమీబియా సరికొత్త చరిత్రను లిఖించింది. అంతర్జాతీయ టీ20ల్లో సౌతాఫ్రికాపై నమీబియాకు ఇది రెండో విజయం. గతేడాది జరిగిన ట్రై సిరీస్‌లోనూ నమీబియా 4 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. దాంతో సౌతాఫ్రికాను రెండు సార్లు ఓడించిన తొలి అసోసియేట్ టీమ్‌గా నమీబియా చరిత్రకెక్కింది. టీ20ల్లో సౌతాఫ్రికాను నెదర్లాండ్స్ ఒకసారి ఓడించింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2022లో ఆ జట్టు ఈ విజయం సాధించింది. మరే అసోసియేట్ టీమ్ సౌతాఫ్రికాను ఓడించలేదు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నమీబియా 20 ఓవర్లలో 9 వికెట్లకు 163 పరుగులు చేసింది. జాన్ ఫ్రైలింక్(38 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60) హాఫ్ సెంచరీతో రాణించగా.. లౌరెన్ స్టీన్‌కాంప్(29 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41) దూకుడుగా ఆడాడు. సౌతాఫ్రికా బౌలర్లలో ప్రేనెలన్ సుబ్రాయెన్ మూడు వికెట్లు తీయగా.. డాన్ జాన్సెన్, బ్యోర్న్ ఫోర్టుయిన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. న్కాబాని మోకోయెనా, డెవాల్డ్ బ్రెవిస్ తలో వికెట్ తీసారు. అనంతరం సౌతాఫ్రికా 20 ఓవర్లలో 9 వికెట్లకు 145 పరుగులే చేసి ఓటమిపాలైంది. డెవాల్డ్ బ్రెవిస్(50 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 75) రాణించినా ఫలితం లేకపోయింది. చివరి ముగ్గురు బ్యాటర్లు డకౌట్‌గా వెనుదిరగడం సౌతాఫ్రికా కొంపముంచింది. అయితే ఈ ముక్కోణపు సిరీస్‌కు సౌతాఫ్రికా ప్రధాన ఆటగాళ్లంతా దూరంగా ఉన్నారు. ద్వితీయ శ్రేణి టీమ్‌తో సౌతాఫ్రికా ఈ సిరీస్ ఆడుతోంది. ఏది ఏమైనా.. సౌతాఫ్రికాపై నమీబియా విజయం హాట్‌టాపిక్‌గా మారింది.

# జర్మనీని చిత్తు

# చేసిన టీమిండియా

బెల్జియం, నెదర్లాండ్స్ సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన 2026 ఎఫ్ఐహెచ్ మహిళల హాకీ వరల్డ్ కప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత మహిళల హాకీ జట్టుకు హాకీ ఇండియా 50 లక్షల రూపాయల భారీ నగదు పురస్కారాన్ని అనౌన్స్ చేసింది. ఆమ్‌స్టెల్‌వీన్ వేదికగా జరిగిన 5/6 క్లాసిఫికేషన్ మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 5 జట్టు జర్మనీని 3–1 తేడాతో ఓడించి భారత జట్టు ఐదో స్థానంలో నిలిచింది. 1974 లో జరిగిన ప్రారంభ ఎడిషన్‌లో నాల్గో స్థానం సాధించిన తర్వాత, గత 52 ఏళ్ల వరల్డ్ కప్ చరిత్రలో భారత మహిళల జట్టు నమోదు చేసిన అత్యుత్తమ ఫలితం ఇదే. టోర్నీ ఆద్యంతం కేవలం నెదర్లాండ్స్ చేతిలో మాత్రమే ఓడిన భారత్, బలమైన చైనా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్లను డ్రాలతో నిలువరించి, సౌతాఫ్రికాను 6–1 తో చిత్తు చేసింది. ఈ ఘనతపై హాకీ ఇండియా ప్రెసిడెంట్ పద్మశ్రీ దిలీప్ టిర్కీ స్పందిస్తూ జట్టును కొనియాడాడు. "భారత మహిళల హాకీ చరిత్రలో ఇది నిజంగా ఒక అద్భుతమైన ఫలితం. 52 ఏళ్ల తర్వాత ప్రపంచకప్‌లో ఐదో స్థానాన్ని దక్కించుకోవడం జట్టు కఠిన శ్రమ, పోరాట పటిమకు నిదర్శనం. మా ప్రశంసలకు గుర్తుగా జట్టుకు 50 లక్షల రూపాయల నగదు బహుమతిని ప్రకటిస్తున్నాను. ఇది రాబోయే టోర్నీల్లో మరింత ఉన్నత స్థాయికి చేరేందుకు ప్లేయర్లకు స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నాను" అని తెలిపాడు. హాకీ ఇండియా సెక్రటరీ జనరల్ భోలా నాథ్ సింగ్ కూడా మాట్లాడుతూ కెప్టెన్ సలీమా టెటే బృందం దేశం గర్వించేలా చేసిందని, ఆసియన్ గేమ్స్ కు ముందు




ఇది గొప్ప ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని పేర్కొన్నాడు. తొలి రెండు క్వార్టర్లలో ఇరు జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా గోల్స్ నమోదు కాకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. భారత గోల్ కీపర్ బిచ్చు దేవి, డిఫెన్స్ విభాగం జర్మనీ పెనాల్టీ కార్నర్లను సమర్థవంతంగా అడ్డుకున్నాయి. అయితే హాఫ్ టైమ్ తర్వాత భారత జట్టు దూకుడు పెంచి, ఫలితాన్ని సాధించింది. 43వ నిమిషంలో ఇషికా చౌదరి రివర్స్ లిఫ్ట్ షాట్‌తో తొలి గోల్ సాధించి భారత్‌కు 1–0 ఆధిక్యం అందించింది. ఆ తర్వాత నిమిషంలోనే దక్కిన పెనాల్టీ కార్నర్‌ను నవ్‌నీత్ కౌర్ గోల్‌గా మార్చడంతో స్కోరు 2–0 తో డబులైంది. 47వ నిమిషంలో నవ్‌నీత్ కౌర్ మరోసారి అద్భుత ఫీల్డ్ గోల్ చేసి ఆధిక్యాన్ని 3–0 కి పెంచింది. 59వ నిమిషంలో జర్మనీ తరఫున లిన్ క్రింగ్స్ ఒక గోల్ సాధించి లోటును తగ్గించినప్పటికీ, భారత జట్టు పట్టు సడలించలేదు. వెటరన్ గోల్ కీపర్ సవితా పూనియా ఆఖరి క్వార్టర్‌లో కీలకమైన పెనాల్టీ కార్నర్‌ను నిలువరించి భారత్ విజయాన్ని ఖాయం చేసింది. చీఫ్ కోచ్ జోర్డ్ మారిజ్నే మార్గదర్శకత్వంలో భారత్ 3–1 తో మ్యాచ్‌ను ముగించి ప్రపంచ వేదికపై సరికొత్త చరిత్ర సృష్టించింది.

# ఆసియా క్రీడలకు నీరజ్ చోప్రా దూరం

**హైదరాబాద్ :** గాయం కారణంగా 2026 సీజన్‌లో మిగతా పోటీలకు భారత జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా దూరమయ్యాడు. శిక్షణ సమయంలో తన చీలమండకు గాయమైందని, దీంతో రాబోయే ఆసియా క్రీడలకూ దూరమవుతున్నానని శనివారం నీరజ్ ప్రకటించాడు. పూర్తిగా కోలుకుని, మరింత బలంగా తిరిగి రావడంపైనే తన దృష్టి ఉందని పేర్కొన్నాడు.






# ప్యారడైజ్ నుంచి యెష నాగుల కట్టమీద పాట విడుదల

నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను అందించారు. ఈ చిత్రం నుంచి రెండో సింగిల్‌గా మోస్ట్ పాపులర్ ఫోక్ సాంగ్ అయిన 'యెష నాగుల కట్ట మీద' పాటను డిజిటల్ వేదికగా విడుదల చేశారు. తెలంగాణ నేటివిటీని ప్రతిబింబించేలా సాగే ఈ జానపద గీతాన్ని సినిమాలో మరింత మాస్ వైబ్‌తో రీమిక్స్ వెర్షన్‌గా తెరకెక్కించారు. ఇప్పటికే సోషల్ మీడియాలోనూ, ప్రజల నోళ్లలోనూ నానుతున్న ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన రాకింగ్ మాస్ బీట్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. 'దసరా' బ్లాక్‌బస్టర్ తర్వాత నానితో పాటు తెరపై ఈ పాటకు రాబోయే మాస్ స్టెప్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చుతున్నాయి. ఈ క్యాచీ సాంగ్‌కు కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, జంగి రెడ్డి మరియు సింగర్ ప్రభ తమ శక్తివంతమైన గాత్రంతో ప్రాణం పోశారు. ఎస్.ఎల్.వి. సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 24, 2026న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.




# నాగార్జున వందో సినిమా

## కింగ్ 100 గ్లింప్స్ విడుదల

అక్కినేని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాగార్జున కెరీర్‌లోని ప్రతిష్టాత్మక 100వ సినిమా సందడి మొదలైంది. 'కింగ్ 100'గా ప్రచారంలో ఉన్న ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్‌ని గ్లింప్స్ ద్వారా రివీల్ చేశారు. సినిమా టైటిల్‌ని 'కింగ్ 100' అని పెట్టడం గమనార్హం. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై అక్కినేని ఫ్యామిలీ నిర్మాణంలో తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. నేడు నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా సినిమా ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేసారు. మనుషుల్లో రెండు రకాలు.. ఒకటి డబ్బున్న వాళ్లు, మరొకటి డబ్బు లేని వాళ్లు అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో నాగార్జునని పరిచయం చేశారు. గ్లింప్స్ చూస్తుంటే డబ్బు లేని ఓ పేదవాడు కసిగా ఎదిగి, మోసాలు చేస్తూ బాగా సంపాదించి కింగ్ స్థాయికి ఎలా ఎదిగాడు అనేది చిత్రంలో చాలా ఇంట్రెస్టింగ్‌గా చూపించనున్నట్టు అర్ధమవుతుంది. మరోవైపు చిత్రంలో ఫాదర్ ఎమోషన్ కూడా ఉండబోతుంది అని, నాగార్జున ఇందులో ఫ్లాష్ బ్యాక్ లో యంగ్ వర్షన్ లో కూడా కనిపించబోతున్నట్టు అర్ధమవుతుంది. చిన్న గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తిని రేపుతోంది. కేవలం కొద్ది సెకన్ల వీడియోతోనే చిత్రంపై భారీ హైప్‌ను క్రియేట్ చేయడంలో మేకర్స్ సక్సెస్ అయ్యారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న అంశం టబు ఎంట్రీ. గతంలో నాగార్జున, టబు కలిసి నటించిన 'నిన్నే పెళ్లాడుతా', 'ఆవిడా మా ఆవిడే' వంటి సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ హిట్ జోడీ మళ్లీ ఒకే సినిమాలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో టబు పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, కథను మలుపు తిప్పే పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ఆమె కనిపించనున్నారని సమాచారం. దీంతో నాగ్–టబు కాంబినేషన్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. 'నితమ్ ఒరు వానమ్' చిత్రంతో దర్శకుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తీక్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలకు, కమర్షియల్ ఎలిమెంట్స్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తూ నాగార్జున 100వ సినిమాను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, దర్శకుడు ఈసారి ఫీల్‌గుడ్ కథకు భిన్నంగా మిస్టరీ, యాక్షన్ అంశాలతో కూడిన కథను ఎంచుకున్నట్లు అంచనా వేస్తున్నారు.

# ఇరుముడి నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమ్‌కు రెడీ




మాస్ మహారాజా రవితేజ హీరోగా, ప్రతిభావంతుడైన దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన హార్ట్ టచింగ్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇరుముడి' . ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అత్యున్నత ప్రమాణాలతో నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చి అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. మొదటి రోజు నుంచే అద్భుతమైన పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి కలెక్షన్లతో దూసుకుపోతోంది. రవితేజ కెరీర్‌లోనే ప్రత్యేకమైన చిత్రంగా నిలిచిన 'ఇరుముడి', భావోద్వేగాలతో కూడిన కంటెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తూ ఘన విజయంతో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. పాన్–ఇండియా స్థాయిలో విడుదలైన యశ్ 'టాక్సిక్' వంటి భారీ బ్జడెట్ చిత్రం బరిలోకి దిగినప్పటికీ, 'ఇరుముడి' క్రేజ్ ఏమాత్రం తగ్గకపోవడం విశేషం. ఆ పోటీని సైతం తట్టుకుని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ హౌస్‌ఫుల్ బోర్డులతో స్టాం÷–రగ్ కలెక్షన్లను రాబడుతోంది. రవితేజ మార్క్ ఎనర్జీతో పాటు త్రినాథ్ పాత్రలో ఆయన పండించిన ఎమోషన్స్, శివ నిర్వాణ టేకింగ్, జీవీ ప్రకాశ్ సంగీతం సినిమా విజయానికి ప్రధాన బలంగా నిలిచాయి. థియేటర్లలో ఇంకా కలెక్షన్ల సునామీ కొనసాగుతున్న తరుణంలోనే, ఈ చిత్ర డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించిన ఆసక్తికరమైన సమాచారం బయటకు వచ్చింది. ÷ూజా సమాచారం ప్రకారం, ప్రముఖ దిగ్గజ ఓటీటీ ఎ÷–లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' ఈ చిత్ర డిజిటల్ రైట్స్‌ను భారీ ఫ్యాన్సీ ధరకు దక్కించుకుంది. థియేట్రికల్ రన్ ముగిసే సమయానికి, అంటే సెప్టెంబర్ 18 నుంచి 'ఇరుముడి' చిత్రాన్ని నెట్‌ఫ్లిక్స్‌లో అధికారికంగా స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. సినిమా విడుదలైన నాలుగు వారాల విండో తర్వాత తెలుగుతో పాటు ఇతర ప్రధాన భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది.

--------------

# మహేంద్రగిరి వారాహి ట్రైలర్ విడుదల




టాలీవుడ్ నటుడు సుమంత్ హీరోగా, సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న డివోషనల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి' ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్‌ను శుక్రవారం చిత్రబృందం విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై లక్ష్మణ్, కలిపు మధు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ డైరెక్టర్ వెంకీ అట్లూరి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. పరమశివుడి ఆజ్ఞతో మహేంద్రగిరిలో కొలువుదీరిన గ్రామదేవత 'వారాహి మాత' నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. మహేంద్రగిరి రాజకుటుంబానికి చెందిన వారు గత 150 ఏళ్లుగా అనుమానాస్పద స్థితిలో వరుసగా మరణిస్తుండటం, ఇదంతా అమ్మవారి శాపం వల్లే జరుగుతోందనే నమ్మకం చుట్టూ ఈ ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఆ రహస్యాన్ని ఛేదించేందుకు హీరో సాహసించే తీరు సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వారాహి మాతగా నటి ఐశ్వర్య రాజేష్ అలరించనుండగా, 'స్టార్ బాయ్' సిద్ధు జొన్నలగడ్డ ఒక కీలక పాత్రలో ట్రైలర్‌లో సర్ ప్రైజ్ ఎంట్రీ ఇచ్చి అంచనాలను అమాంతం పెంచేశారు. వీరితో పాటు మీనాక్షి గోస్వామి, మాళవిక నాయర్, బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, రాజీవ్ కనకాల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సోషియో–ఫాంటసీ థ్రిల్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 2026న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వారాహికి ఎదురెళ్లి ఈ శాపాన్ని తప్పిస్తాను' అంటున్నారు సుమంత్. మహేంద్రగిరి రాజ వంశస్థులకు వారాహి అమ్మవారి శాపం ఎలా తగిలింది? అందుకు కారణం ఏంటి? మరి అన్నట్లుగానే ఆ శాపం ఏంటో కథానాయకుడు కనుగొన్నాడా? శాప విమోచనకు ఏం చేశాడు? అన్నది తెలియాలంటే 'మహేంద్రగిరి వారాహి' చూడాల్సిందే. సుమంత్ హీరోగా దర్శకుడు సంతోశ్ జాగర్లపూడి తెరకెక్కించిన సోషియో ఫాంటసీ చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మాళవికా నాయర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీ సెప్టెంబరు 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ట్రైలర్ విడుదలైంది. ఆద్యంతం థ్రిల్ పంచేలా మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.

# బేబీమూన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోన్న సామ్



ప్రస్తుతం సమంత తల్లికాబోతున్న ఆనందంలో ఉన్నారు. ఒకవైపు బేబీమూన్ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోన్న సామ్.. మరోవైపు వ్యాయామం చేస్తూ అభిమానులతో ఫొటోలు పంచుకుంటున్నారు. తాజాగా ఇన్‌స్టా వేదికగా ఫ్యాన్స్‌తో ముచ్చటించారు. కొందరు తల్లులు ఆమెకు సలహాలు ఇవ్వగా.. మరికొందరు ఆమెతో వారి అనుభవాలు పంచుకున్నారు. బేబీ కోసం కావాల్సిన వస్తువులన్నీ కొన్నాను. వాటిని చూస్తుంటే కాస్త కంగారుగా ఉంది. అందుకే ప్రస్తుతానికి వాటిని ప్యాక్ చేసి ఆ బ్యాగ్‌ను ఒక లాప్‌టాప్ స్టాండ్‌గా వాడుతున్నానన్నారు. ప్రెగ్నెన్సీతో ఉన్నప్పటి నుంచి నాకు కలలు వస్తున్నాయి. మీకు కూడా వస్తున్నాయా అంటూ ప్రశ్నలు వేస్తున్నారు. నిజంగానే.. ఈ విచిత్రమైన కలల గోల ఏంటో అర్థం కావట్లేదు.

మరోవైపు11 కేజీలు పెరిగానన్నారు. కొత్తగా తల్లి అయిన తర్వాత చాలా మార్పులు వస్తాయట.

నేను ఆ క్షణాల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. పుట్టినవారికి పాలు పట్టడం, జోలపాడి నిద్రపోయేలా చేయడం.. ఈ పనులు ఫుల్ టైమ్ జాబ్‌లా మారిపోతాయి. అది చాలా అందమైన, గొప్ప అనుభూతి. జీవితాన్ని మార్చే అనుభవం. మాతృత్వం ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. మాతృత్వం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఇప్పటి వరకు తెలియదు. నేను ఊహించలేదు కూడా. మంచి విషయాన్ని తెలిపారు. ధన్యవాదాలు అంటున్నారు. పుట్టబోయే బిడ్డకు ఏం పేరు పెడతారంటే ..ఓ పేరును ఎంచుకోవడం చాలా కష్టం.. దీనికి మీ అందరి సహాయం కావాలి. స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చేదాక చాలా టెన్షన్‌గా ఉంటుంది. అయితే ఈ కొత్త దశను పూర్తిగా ఆస్వాదిస్తున్నానని సమంత ఆనందంగా చెప్పారు.



# టాక్సిక్ భారీ షాక్!

**'ధురంధర్ 2', 'పుష్ప 2' కంటే వెనుకబడిన 'టాక్సిక్'**



యశ్ నటించిన భారీ బడ్జెట్ గ్యాంగ్‌స్టర్ చిత్రం 'టాక్సిక్' బాక్సాఫీస్ వద్ద రెండో రోజు భారీగా వెనకడుగు వేసింది. తొలి రోజు రూ.100 కోట్లకు పైగా వసూళ్లతో దూసుకెళ్లిన ఈ సినిమా.. రెండో రోజు మాత్రం గణనీయంగా తగ్గింది. 'ధురంధర్ 2', 'పుష్ప 2', 'కేజీఎఫ్ 2' వంటి భారీ చిత్రాల రెండో రోజు వసూళ్ల స్థాయిని అందుకోలేకపోయింది.

ఆగస్టు 26న విడుదలైన 'టాక్సిక్' తొలి రోజు దేశీయంగా రూ.101.10 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. రెండో రోజు రూ.36.40 కోట్లకే పరిమితమైంది. తొలి రెండు రోజుల్లో దేశీయంగా రూ.137.50 కోట్ల నెట్, రూ.164.50 కోట్ల గ్రాస్ వసూలు చేసింది.విదేశాల్లో రెండో రోజు రూ.10 కోట్లు రాబట్టింది. దీంతో ఓవర్సీస్ గ్రాస్ రూ.26.25 కోట్లకు చేరింది. రెండు రోజుల ప్రపంచవ్యాప్త గ్రాస్ వసూళ్లు రూ.190.75 కోట్లుగా నమోదయ్యాయి.రెండో రోజు వసూళ్లలో హిందీ వెర్షన్ రూ.23 కోట్లు రాబట్టి ముందంజలో నిలిచింది. కన్నడ వెర్షన్ రూ.8.50 కోట్లు, తెలుగు వెర్షన్ రూ.3 కోట్లు వసూలు చేశాయి. తమిళంలో రూ.1.50 కోట్లు, మలయాళంలో రూ.40 లక్షలు వచ్చాయి.అయితే 'ధురంధర్ 2' రెండో రోజు రూ.80.72 కోట్లు, 'పుష్ప 2' రూ.93.80 కోట్లు, 'కేజీఎఫ్ 2' రూ.90.50 కోట్లు వసూలు చేశాయి. 'ఆర్ఆర్ఆర్' రెండో రోజు రూ.86.70 కోట్ల నెట్ సాధించింది. ఈ చిత్రాలతో పోలిస్తే 'టాక్సిక్' రెండో రోజు జోరు బాగా తగ్గింది.

# 'ప్రళయ్' గురించి లీకులిస్తున్న లోకబ్యూటీ



దక్షిణాది చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ కల్యాణి ప్రియదర్శన్ బాలీవుడ్ అరంగేట్రానికి సిద్ధమయ్యారు. బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ –ప్రళయ్– చిత్రంతో హిందీ పరిశ్రమలో అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా కల్యాణి సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ.. ఈ మూవీ స్క్రిప్ట్ మొదటి పేజీ ఫోటోను షేర్ చేయడంతో ఈ లీకులు ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్‌గా మారాయి.ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన ప్రొడక్షన్ పనులు సాగుతున్నాయి. ముంబైలో షెడ్యూల్ చేస్తున్నారని సమాచారం. ఈ ఏడాది తన కుటుంబంతో కలిసి ఓనం పండుగను జరుపుకోలేకపోయానని కల్యాణి తెలిపారు. సాంప్రదాయ ఓనం –సద్య–తో పాటు పండుగ వేడుకలను మిస్ అవుతున్నా.. –ప్రళయ్– ప్రాజెక్ట్ కోసం పూర్తిగా దృష్టి సారించినట్లు కళ్యాణి పేర్కొన్నారు. పండుగ సంబరాలకు దూరమైనా.. కొత్త ప్రయాణం విషయంలో ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు కళ్యాణి అభిమానులతో షేర్ చేసారు. ఈ సినిమా కథాంశం ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని సమాచారం. ఒక –డిస్టోపియన్– నేపథ్యంలో –జాంబీ అపోకలిప్స్– ఎలిమెంట్స్‌తో కూడిన ఎమోషనల్ సర్వైవల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రానుంది. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఒక వ్యక్తి చేసే పోరాటాన్ని, భావోద్వేగాల మేళవింపుతో తెరకెక్కించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ–ప్రొడక్షన్ పనులు ముంబైలో వేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు హన్సల్ మెహతా కుమారుడు జై మెహతా దర్శకత్వం వహిస్తున్నారు. ఆయనకు ఇది దర్శకుడిగా తొలి సినిమా కావడం విశేషం

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com